**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను...సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:05 | సంచిక:01 | శనివారం ఆగస్ట్ 08, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# చట్టం చేస్తున్నాం...

## బీసీలకు సంరక్షణ కల్పిస్తాం



**చీరాల, ఆగస్టు 7 :**
బీసీల సంరక్షణను చేపట్టే బాధ్యత కూటమి ప్రభుత్వానిదేనని... దీనికోసం త్వరలోనే చట్టం చేస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. బీసీ సంరక్షణ చట్టం కోసం ముసాయిదా సిద్ధమైందని వెల్లడించారు. శుక్రవారం 12వ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా బాపట్ల జిల్లా చీరాల నియోజకవర్గంలోని కొత్తపేట గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన నేతన్న సేవలో సంక్షేమ పథకాన్ని సీఎం ప్రారంభించారు. రాష్ట్రంలోని అర్హులైన చేనేత కుటుంబాలకు రూ. 25 వేల చొప్పున ఆర్థిక సాయాన్ని సీఎం అందించారు. మొత్తంగా 71,536 చేనేత కుటుంబాలకు రూ.179 కోట్లను సీఎం చంద్రబాబు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను ముఖ్యమంత్రి వివరించారు. అలాగే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందుల్లో ఉన్నా... రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం-అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడడం లేదని ముఖ్యమంత్రి వెల్లడించారు. అలాగే రాష్ట్రంలో జరుగుతున్న ప్రగతిని అడ్డుకునేలా జరుగుతున్న కుట్రల పట్ల ప్రజలు అప్రమత్తతో ఉండాలని సూచించారు. ఇలాంటి వారి విషయంలో ప్రభుత్వం కఠినంగా ఉంటుందని... ప్రజలు కూడా కుట్రలు పన్నే వారి నైజాన్ని గమనించాలని కోరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..."స్వదేశీ ఉద్యమ స్ఫూర్తిని గుర్తు చేసుకునేలా ఆగస్ట్ 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం.




2లో

- చేనేతలకు మేలు చేసేది... అండగా నిలిచేది కూటమి ప్రభుత్వమే
- ఆర్థిక కష్టాలున్నా సంక్షేమం–అభివృద్ధిలో రాజీపడడం లేదు
- కుటుంబానికి ఇల్లు... రాష్ట్రానికి రాజధాని అవసరం
- మాది బ్రాండ్ ఇమేజ్... వాళ్లది బ్యాడ్ ఇమేజ్
- 44 ఏళ్లు వస్తే వయసైపోయినట్లా...?
- 12వ జాతీయ చేనేత దినోత్సవంలో సీఎం చంద్రబాబు
- చీరాలలో నేతన్న సేవలో పథకం ప్రారంభం
- కుటుంబానికి రూ.25 వేలు చొప్పున 71,536 కుటుంబాలకు రూ. 179 కోట్లు జమ చేసిన సీఎం చంద్రబాబు

# భారత్-చైనా

## అధికారుల భేటీ..

### కేంద్రం స్పందన ఇదే..



- వాస్తవాధీన రేఖ వెంబడి పరిస్థితిపై సమీక్ష.
- సరిహద్దు ప్రాంతాల్లోని నదుల డేటా షేరింగ్‌పై చర్చ.
- భారత్--చైనా మధ్య అపరిష్కృతంగా ఉన్న సరిహద్దు సమస్యలపై సంప్రదింపులు.
- అన్ని అంశాలపై స్పష్టంగా చర్చించినట్లు విదేశాంగ శాఖ వెల్లడించింది.
- గల్వాన్ ఘర్షణ తర్వాత దెబ్బతిన్న ద్వైపాక్షిక సంబంధాల్లో ఇటీవల కొంత సానుకూల వాతావరణం కనిపిస్తోంది.

సరిహద్దు సహా ఇతర విషయాల్లో ఉన్న అపోహలను తొలగించుకునేందుకు భారత్–చైనా అధికారులు సమావేశమయ్యారు. ఈ అంశాలపై సంప్రదింపులు, సమన్వయం కోసం ఏర్పాటైన యంత్రాంగం 36వ భేటీ దిల్లీలో జరిగింది. సరిహద్దులో ఉన్న నదుల డేటా షేరింగ్ తదితర అంశాలపై చర్చించారు. ఈ భేటీపై విదేశాంగ శాఖ సందిస్తూ.. "అన్ని అంశాలపై స్పష్టంగా చర్చించాం. వాస్తవాధీన రేఖ వెంబడి పరిస్థితిపై సమీక్ష జరిగింది" అని పేర్కొంది.
అపరిష్కృతంగా ఉన్న సరిహద్దు సమస్యలు దశాబ్దాలుగా భారత్–చైనా మధ్య తీవ్ర అపనమ్మకానికి కారణమవుతున్నాయి. గల్వాన్ ఘర్షణతో రెండు దేశాల సంబంధాలు తీవ్ర ఒత్తిడికి గురయ్యాయి. ఇటీవల కాస్త సానుకూల వాతావరణం కనిపిస్తోంది. కొన్నినెలల క్రితం షాంఘై సదస్సు కోసం ప్రధాని మోదీ చైనాలో పర్యటించగా.. బ్రిక్స్ సమ్మిట్ కోసం చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ భారత్ వస్తారని వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఔవీజజ సమావేశం జరిగింది.

# విస్తారంగా వర్షాలు కురవాలని వరుణ యాగం..

## సీఎం రేవంత్ నిర్ణయం



హైదరాబాద్: రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురవాలని ఆకాంక్షిస్తూ వరుణ యాగం నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి (=వఝుత్ష్ట్ర =వఎఎఎ) నిర్ణయించారు. యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం అర్చకులు, వేదపండితులు నిర్ణయించిన ముహూర్తం మేరకు ఈనెల 10న నాగార్జునసాగర్‌లో ఈ యాగం నిర్వహించనున్నారు. సాగర్ తీరంలోని విజయ విహార్ ప్రాంగణంలో దీనికి సంబంధించి ఏర్పాట్లు చేస్తున్నారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో అర్చకులు యాగక్రతువులు నిర్వహించనున్నారు. కృష్ణా–గోదావరి నదులు, చెరువులు జలకళ సంతరించుకోవాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలనే సంకల్పంతో ప్రత్యేక పూజలు చేయనున్నారు. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సారథ్యంలో వరుణ యాగం జరగనుందని తెలంగాణ సీఎం కార్యాలయం తెలిపింది. యాగం అనంతరం నిర్వహించే పూర్ణాహుతి కార్యక్రమంలో సీఎం రేవంత్ పాల్గొంటారని పేర్కొంది.

# బోనాల పండగతో 9న మద్యం

## దుకాణాల మూసివేత




మందుబాబులకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేశ్ షాక్ ఇచ్చారు. బోనాల పండుగ సందర్భంగా ఆగస్టు 9న మద్యం దుకాణాలను మూసివేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఆ రోజు ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకు వైన్ షాపులు, కల్లు దుకాణాలు, బార్లు మూసివేయాలని సీపీ రమేశ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. కూకట్‌పల్లి, అల్లాపూర్, రాయదుర్గం, జీడిమెట్ల, మేడ్చల్, చందానగర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈ ఆదేశాలు అమల్లో ఉంటాయని సీపీ రమేశ్ పేర్కొన్నారు.
రెస్టారెంట్లకు అనుబంధంగా ఉన్న బార్లకూ ఈ ఆదేశాలు వర్తిస్తాయని ఆయన తెలిపారు. అయితే స్టార్ హోటళ్లలోని బార్లు, రిజిస్టర్డ్ క్లబ్‌లలోని బార్లకు మినహాయింపు ఉంటుందని వెల్లడించారు. ప్రజా శాంతి, భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. బోనాల వేడుకలు ప్రశాంతంగా జరిగేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా ఈ ఉత్తర్వులు జారీ చేసినట్లు సీపీ రమేశ్ పేర్కొన్నారు.

# ఏపీ అభివృద్ధిలో సీఏల పాత్ర అత్యంత కీలకం:

## మంత్రి పయ్యావుల



అమరావతి: రాష్ట్ర అభివృద్ధిలో ఛార్టెడ్ అకౌంటెంట్ల పాత్ర అత్యంత కీలకమని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. మంగళగిరిలో నిర్వహించిన 'ద ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఛార్టెడ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా' సదస్సులో ఆయన మాట్లాడారు. పారదర్శక ఆర్థిక వ్యవస్థ, సమర్థమైన పన్నుల నిర్వహణ, పెట్టుబడుల ఆకర్షణ, సుస్థిర అభివృద్ధికి సీఏల సేవలు అవసరమన్నారు.

పేజి 2లో ▶




# సంపాదకీయం

## కాక్రోచ్ కదన కుతూహలమేమిటి?

నమ్మశక్యం కాని విషయాలు అప్పుడప్పుడు వాస్తవాలుగా పరిణమించడం భారతదేశ విలక్షణత. తమ చుట్టూ ఉన్న సమాజాన్ని మార్చివేయాలని అనునిత్యం అనేకానేక మంది ఆకాంక్షిస్తుంటారు. స్వప్న సాధకులు ఎంతమంది? అరుదు, చాలా అరుదు. కనుకనే ఉద్యమ భారతంలో 30 ఏళ్ల యువకుడు అభిజిత్ దీప్కే సాఫల్యాన్ని ఒక అసాధారణ విజయంగా మనం భావించి తీరాలి.

'కాక్రోచ్‌లు సంఘటితమవ్వాలి' అని మే 16న విజ్ఞప్తి చేసిన ఒక ట్వీట్ దేశవ్యాప్తంగా యువజనుల నిరసనోద్యమంగా ప్రజ్వరిల్లి అంతిమంగా ఒక కేంద్రమంత్రి రాజీనామాకు దారితీస్తుందని ఎవరు ఊహించారు? ఈ దేశంలో, నెల రోజుల క్రితం దీప్కే గురించి విన్నవారు ఎంతమంది? ఆయన ఏర్పాటు చేసిన కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ)ని పట్టించుకున్నవారెంతమంది? మరి నేడు శంభాజీనగర్‌లోని దీప్కే నివాసం ఎదుట వందలాది టీవీ చానెళ్ల రిపోర్టర్లు, యూట్యూబర్లు, సీనియర్ రాజకీయ నాయకులు బారులు తీరుతున్నారు. ఆన్‌లైన్ ఫ్యాడ్‌గా అనేకమంది కొట్టిపారేసిన ఉదంతమే అనూహ్యంగా ఈ ఏడాది అతిపెద్ద రాజకీయ సంఘటనగా నిలిచింది.

ఉద్యమ తక్షణ లక్ష్యం నెరవేరింది. అసలు సవాల్ ఇప్పుడే మొదలయింది. కాక్రోచ్ జనతా పార్టీ ఇప్పుడు ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే స్వతంత్ర బృందం (ప్రెజర్ గ్రూప్)గా ఉండిపోతుందా? లేక, ఎన్నికల రాజకీయాలలోకి దూకుతుందా? ఈ విషయమై దీప్కేను ఇటీవల ఒక ఇంటర్వ్యూలో ప్రశ్నించాను (సామాజిక మాధ్యమాలలో అనేకమంది సైతం ఇదే ప్రశ్న అడుగుతున్నారు).. నా ప్రశ్నకు దీప్కే వెన్వెంటనే ఇలా సమాధానమిచ్చారు: 'సీజేపీని ఒక రాజకీయపార్టీగా మార్చే విషయం గురించి మేము ఆలోచించనే లేదు. ఒక ప్రజాస్వామ్య వ్యవస్థలో పాలకుల జవాబుదారీతనాన్ని డిమాండ్ చేసే నిరసనోద్యమంగా మాత్రమే ఉండిపోవాలని మేము భావిస్తున్నాము'.

ఇటువంటి మాటలనే ఇండియా ఇంతకు ముందూ విన్నది. 2011లో అవినీతి నిర్మూలనోద్యమం ఉధృతంగా కొనసాగుతున్నప్పుడు రాజకీయాలలోకి ప్రవేశించే ఉద్దేశం తనకు ఎంతమాత్రం లేదని అరవింద్ కేజ్రీవాల్ పదే పదే ఉద్ఘాటించారు. రెండు సంవత్సరాల అనంతరం ఢిల్లీ ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్ఠించింది ఆయనే కాదూ? విజయవంతమైన ప్రతి నిరసనోద్యమమూ అంతిమంగా ఒకే విధమైన సందిగ్ధావస్థ నెదుర్కోవటం కద్దు: నైతిక పలుకుబడిని రాజకీయ అధికారంగా మార్చుకోవడం ఎలా? ఈ సంకట పరిస్థితిని చాలా మంది కంటే దీప్కే మెరుగ్గా అర్థం చేసుకున్నారు. ఆమ్ ఆద్మీ పార్టీతో పనిచేసిన అనుభవం దీప్కేకు ఉన్నది. ప్రజాగ్రహాన్ని ఎన్నికల విజయంగా ఎలా మార్చుకోవచ్చో ఆప్ నిరూపించింది. ఉద్యమ సాఫల్యంతో సమకూరిన నైతిక అధికారాన్ని, పోటీ రాజకీయాలలోకి ప్రవేశించిన తరువాత నిలబెట్టుకోవడం ఎంత కష్టమో అన్నదానికి కూడా ఆ పార్టీ ఒక దృష్టాంతం అయింది. ఎన్నికల రాజకీయాలలోకి దిగిన తరువాత పొత్తులు, రాజీలు, సంస్థాగత ఒత్తిళ్లు అనివార్యం కదా.

వ్యవస్థపై ప్రజాగ్రహం మాత్రమే కాకుండా మరెన్నో అంశాలు కలిసివస్తేనే మౌలిక రాజకీయ మార్పును సాధించడం సాధ్యమవుతుంది. చరిత్ర సూచిస్తున్న సత్యమిది. సరైన సమయంలో సరైన నాయకుడు రంగంలో ఉండడం చాలా ముఖ్యం. అంతకంటే ముఖ్యంగా అతడి ప్రాభవ ప్రాబల్యాలకు ఒక స్పష్టమైన సామాజిక మద్దతు ఉండి తీరాలి. కేజ్రీవాల్ కేవలం అవినీతి నిర్మూలనోద్యమం ఆధారంగా ఢిల్లీ అధికారాన్ని కైవసం చేసుకోలేదు. అంతకంతకూ విస్తరిస్తోన్న పట్టణ మధ్యతరగతి వర్గానికి ఆయన రాజకీయ గొంతుక అయ్యారు. ఆ విస్తృత సామాజికవర్గం ఆలంబనతోనే కేజ్రీవాల్ తన అధికారోన్నతికి సోపానాలు నిర్మించుకున్నారు. తమిళనాడులో ఈ ఏడాది అసాధారణ రాజకీయ విజయం సాధించిన జోసెఫ్ విజయ్ కథ కూడా విశిష్టమైనది. సినీనటుడు అయిన విజయ్, తమిళ సమాజానికి విలక్షణమైన సినిమా సంస్కృతి, రాజకీయాలను కలగలిపి అద్భుత విజయాన్ని అందుకున్నారు. ద్రావిడ పార్టీల దశాబ్దాల ప్రాబల్యాన్ని ఎదుర్కొనేందుకు ఆయన ప్రధానంగా యువతరంపై ఆధారపడ్డారు. సంప్రదాయ కుల, వర్గ అంతరాలకు అతీతంగా యువ ఓటర్లు విజయ్ పట్ల ఆకర్షితులయ్యారు. ఆయనకు అద్వితీయ విజయాన్ని అందించారు.

ప్రజల ధర్మాగ్రహం ఒక ఉద్యమాన్ని ప్రజ్వలింప జేయవచ్చు. అయితే అది అరుదుగా మాత్రమే ఎన్నికల సవాళ్లను సమర్థంగా ఎదుర్కోగలుగుతుంది. కాక్రోచ్ జనతా పార్టీ కీలక మద్దతుదారులు ఎవరు? ప్రశ్న పత్రాల లీక్‌లపై ఆగ్రహిస్తోన్న జెన్ జీ విద్యార్థులా? ఉద్యోగాన్వేషణలో వేసారుతున్న నిరుద్యోగ పట్టభద్రులా? భారత్ అనుపమానంగా సాధిస్తున్న అభివృద్ధిలో తమకు సముచిత రీతిలో వాటా లభించడం లేదని ఆగ్రహిస్తున్న దిగువ మధ్యతరగతి ప్రజలా? కొత్త రాజకీయ వ్యూహాలకు ప్రయత్నిస్తున్న అంబేడ్కర్ వాదులా? అధికారంలో ఏ పార్టీ ఉన్నా ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా వ్యవహరించడంలేదని ఆగ్రహిస్తున్న ముప్పై ఏళ్ల లోపు వయసు ఉన్న నవ యువతరమా? ఈ ప్రశ్నలకు సమాధానం లభించనంతవరకు ఏ నిరసనోద్యమాన్ని అయినా సరే ఒక ఎన్నికల శక్తిగా మార్చడమనేది చాలా కష్టసాధ్యమవుతుంది.

సీజేపీ విషయంలో మరో కారణం కూడా ఉన్నది. 2013లో ఢిల్లీలో, 2026లో తమిళనాడులో ఉన్న రాజకీయ పరిస్థితులకు నేటి జాతీయ రాజకీయ దృశ్యం పూర్తిగా భిన్నమైనది. ఇప్పుడు భారతీయ జనతా పార్టీ భారతదేశ ప్రధాన ఎన్నికల శక్తిగా వర్థిల్లుతోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీర్తి చంద్రికలు కించిత్ మసకబారి ఉండవచ్చు గానీ ఆయన ఇప్పటికీ శిఖర సమానుడు. ఒక అజేయశక్తిగా వెలుగొందుతున్నారు. కేంద్ర కేబినెట్ మంత్రి రాజీనామాను అనివార్యం చేయడం విశిష్ట రాజకీయ విజయమే, సందేహం లేదు. అయితే మహాశక్తిమంతమైన బీజేపీ ఎన్నికల యంత్రాంగాన్ని ఓడించడం పూర్తిగా భిన్నమైన విషయం. అదంత తేలికైన వ్యవహారం కాదు.

నిజానికి సీజేపీ బలం, ప్రభావశీలత అంతా కచ్చితంగా అది మరొక రాజకీయ పార్టీ కాకపోవడంలోనే ఉన్నది. సీజేపీ నిర్వహించిన జంతర్ మంతర్ ఆందోళన భారతీయ యువజనులను చైతన్యపరచడమే కాదు, సమస్త భారతీయుల మనసులపై చెరగని ముద్ర వేసింది. సంప్రదాయ పక్షపాత రాజకీయాలకు అతీతంగా ఒక విశాల

## ద్వారకాతిరుమల ఎస్సీ కాలనీలో తీరిన విద్యుత్ కష్టాలు.. ఇమ్మడి రత్నాజీ చొరవతో స్తంభం ఏర్పాటు.

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు 7
ద్వారకాతిరుమల ప్రతినిధి.



ద్వారకాతిరుమల ఎస్సీ కాలనీలో సంవత్సరాలుగా ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ వైర్ల సమస్యకు శుక్రవారం పరిష్కారం లభించింది. "ఇంటింటికి కూటమి పాలన" కార్యక్రమంలో భాగంగా కాలనీలో పర్యటించిన సమయంలో స్థానికులు ఈ సమస్యను తెలపడంతో.. గోపాలపురం నియోజవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు ఇమ్మడి రత్నాజీ వెంటనే స్పందించి ఆయన ప్రత్యేక చొరవతో అధికారులతో మాట్లాడి కాలనీలో నూతన విద్యుత్ స్తంభం ఏర్పాటు చేసి వైర్లను సరిచేశారు. సంవత్సరాల నాటి భయం తొలగించినందుకు కాలనీవాసులు రత్నాజీకి మరియు కూటమి నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చట్టం చేస్తున్నాం...బీసీలకు సంరక్షణ కల్పిస్తాం

మొదటిపేజీ తరువాయి

ఇది మరపురాని రోజుగా ఉండాలనే నేతన్న సేవలో... పథకాన్ని ప్రారంభించాం. ఎన్నికల్లో ఇచ్చిన హామీలే కాదు... చెప్పని వాటినీ అమలు చేస్తున్నామనడానికి నేతన్న సేవలో పథకమే నిదర్శనం. చేనేత కేవలం ఒక వృత్తే కాదు... భారతీయ సంస్కృతికి ప్రతీక. దేశం గర్వించే కళ చేనేత. మన రాష్ట్రం అనేక చేనేత కళలకు నిలయం. అలాంటి వర్గానికి ఆసరాగా ఉంటున్నాం. చీరాల, వెంకటగిరి, ధర్మవరం, ఉప్పాడ, మంగళగిరి, పొందూరు, పెడన, శ్రీకాళహస్తి, నరసాపురం... ఇలా రాష్ట్రంలో అనేక చేనేత ఉత్పత్తులు విశిష్ట గుర్తింపు పొందాయి. 1.27 లక్షల మంది చేనేత రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. నేతన్న సేవ పథకమే కాదు... ఇప్పటికే నేతన్నలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. చేనేత కుటుంబాలకు నెలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్ యూనిట్లకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. 62,541 చేనేత కుటుంబాలు, 10,032 పవర్‌లూమ్ యూనిట్లకు ప్రయోజనం కలుగుతోంది. చేనేతలకు 50 ఏళ్లకే ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పెన్షన్ అందిస్తున్నాం. 85 వేల మంది చేనేతలకు ఫించన్‌గా రూ.4 వేల చొప్పున నెలకు రూ.35 కోట్లు ఇస్తున్నాం. రూ.420 కోట్లు ఏడాదికి ఖర్చు పెడుతున్నాం. రాష్ట్రంలోని 109 ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు క్యాష్ క్రెడిట్ ద్వారా రూ.79 కోట్లు ఇచ్చాం. స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం కింద రూ.10 కోట్ల వ్యయంతో 10 చేనేత క్లస్టర్లకు ఆమోదం పొందాయి. హ్యాండ్లూమ్ మార్కెటింగ్ అసిస్టెన్స్ కార్యక్రమంతో నేత కార్మికులకు నేరుగా మార్కెట్ అవకాశాలు వచ్చాయి. ఉప్పాడలో ప్రత్యేక మౌలిక సదుపాయాల ప్రాజెక్టు, మంగళగిరిలో హ్యాండ్లూమ్ పార్కు ఏర్పాటు చేస్తున్నాం. అమరావతిలోని శాఖమూరులో చేనేత, హస్తకళల మ్యూజియం కూడా వస్తోంది. విశాఖపట్నంలో రూ.4,200 కోట్ల పెట్టుబడితో సుస్థిర టెక్స్‌టైల్ రీసైక్లింగ్ యూనిట్ ఏర్పాటు కానుంది."అని సీఎం చంద్రబాబు అన్నారు.




### బీసీలకు అండగా...

"బీసీలకు కూటమి ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా నిలుస్తోంది. వారి సంక్షేమం కోసం పని చేయడంతోపాటు... రక్షణ కల్పించేందుకు చట్టం చేస్తున్నాం. దీని కోసం ముసాయిదా ఇప్పటికే సిద్ధమైంది. ఇక బీసీల సంక్షేమంలో భాగంగా వివిధ వర్గాలను అన్ని రకాలుగా అభివృద్ధి సాధించేలా చర్యలు తీసుకుంటున్నాం. చేపల వేట నిషేధ సమయంలో 1.34 లక్షల మత్స్యకార కుటుంబాలకు రూ.20 వేల చొప్పున రెండేళ్లలో రూ.505 కోట్లు ఇచ్చాం. వడ్డెరలకు మైనింగ్ లీజులు, గీత కార్మికులకు ఎక్సైజ్ షాపులు కేటాయించాం. సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటుకు బీసీలకు 3 కిలో వాట్లకు అదనంగా రూ.20 వేలు సబ్సిడీ ఇస్తున్నాం. రాష్ట్రంలో అందరికీ రూ.2.5 లక్షల చొప్పున యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకువస్తున్నాం. అభివృద్ధితో పాటు సంక్షేమం, సుపరిపాలనను అందించేలా కూటమి ప్రభుత్వం పని చేస్తోంది. పేదలు భోజనానికి ఇబ్బందులు పడకుండా రూ.5 అన్నా క్యాంటీన్లో భోజనం అందిస్తున్నాం. కొందరు వ్యక్తులు దీనికీ అడ్డం పడి అన్నా క్యాంటీన్లను ఎత్తేశారు. విద్య అందరికీ అందాలన్న లక్ష్యంతో తల్లికి వందనం పథకం కింద ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ.. వారి తల్లుల ఖాతాలో డబ్బులు జమ చేస్తున్నాం. సంక్షేమంతో పాటు అభివృద్ధిపైనా శ్రద్ధ పెడుతున్నాం. గత పాలనలో రోడ్లన్నీ గుంతలే. మన రాష్ట్రాన్ని చూసి ఎగతాళి చేశారు... ఇప్పుడు రోడ్లకు మరమ్మత్తులు చేశాం. పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించాం... రూ. 12 లక్షల కోట్ల మేర పెట్టుబడులు ఇప్పటికే గ్రౌండ్ అయ్యాయి. యువతకు ఉద్యోగాలు వచ్చేలా చేస్తున్నాం... అభివృద్ధి-ఉపాధి కల్పించేలా పారిశ్రామికాభివృద్ధి చేస్తున్నాం. రోడ్లు, పోర్టులు, విమానాశ్రయాలు కూడా రాష్ట్రంలో నిర్మించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నాం. గత పాలకుల నిర్వాకం వల్ల ఆర్థిక ఇబ్బందులున్నా... గడచిన 2 ఏళ్లల్లో పేదలను ఆదుకునేందుకు రూ.1.50 లక్షల కోట్లు సంక్షేమం చేశాం. అభివృద్ధి కోసం 2 ఏళ్లల్లో రూ.1.34 లక్షల కోట్లు ఖర్చు చేశాం. రోడ్లు సహా ఇతర మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నాం."అని ముఖ్యమంత్రి వివరించారు.

### కుటుంబానికి ఇల్లు... రాష్టానికి రాజధాని

"గత పాలనలో రాజధాని లేకుండా చేశారు... రాష్ట్రం పేరు చెబితే ఇతర ప్రాంతాల్లో చులకన అయ్యేలా చేశారు. అద్భుతమైన నగరం ఉండాలనే అమరావతిని నిర్మిస్తున్నాం. రాజధానిపై గత పాలకులు నాలుక మడతపెట్టారు. మూడు ముక్కలాట ఆడారు. రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు. దేశంలో ఏ రాష్ట్రమైనా తమ రాజధాని నగరాలను ఘనంగా చెప్పుకుంటున్నాయి. గత పాలనలో రాజధానే లేకుండా పోయింది. కూటమి అధికారంలోకి వచ్చాక అమరావతి పనులు రీస్టార్ట్ చేశాం. ఆగస్టు 13 తేదీన



రాజధానిలోని ప్రధాన రాజమార్గం సీడ్ యాక్సెస్ రోడ్డు ప్రారంభం అవుతుంది. వేగంగా జరుగుతున్న పనులు చూసి రాజధానిపై మళ్లీ కుట్రలు పన్నుతున్నారు. మావిగన్, వాటికన్ అంటూ ఏవోవో చెబుతున్నారు. మళ్లీ మూడు ముక్కలాట కావాలా...? రాజధానిని విధ్వంసం చేసుకుంటామా..? కుటుంబానికి ఇల్లు, రాష్టానికి రాజధాని అవసరం. గత ప్రభుత్వం రాష్ట్ర పరువును తీసేసింది. ఇమేజ్ ను దారుణంగా దెబ్బతీసింది. కూటమి వచ్చాక మళ్లీ ఏపీ బ్రాండ్ ను పునరుద్ధరించాం. పెట్టుబడులు తీసుకువచ్చి పరిశ్రమల్ని ఏర్పాటు చేయిస్తున్నాం. వాళ్లది బ్యాడ్ ఇమేజ్... మాది బ్రాండ్ ఇమేజ్. కోర్టు కేసులు వేసి అడ్డుకున్నా మెగా డీఎస్సీ ద్వారా 16 వేల ఉద్యోగాలు ఇచ్చాం. ఏడాదిన్నర తర్వాత ఇప్పుడు మళ్లీ పేపర్ లీక్ అంటూ కుట్ర రాజకీయాలు చేస్తున్నారు. కోర్టు చీవాట్లు పెట్టినా... మళ్లీ ధర్నాలు చేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ప్రజలకు ఇబ్బందులు కల్పిస్తూ ప్రజలను వేధిస్తున్నారు. జెన్-జీ యువత అభివృద్ధిని కోరుకుంటోంది. కానీ కొందరు గొడ్డలి జనరేషన్ కు చెందిన వారు అభివృద్ధిని అడ్డుకుంటున్నారు. వీళ్లది గొడ్డలి జె. అభివృద్ధిని అడ్డుకునేలా చేసే అరాచకాలను ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించం. కఠిన చర్యలకు వెనుకాడం."అని ముఖ్యమంత్రి చెప్పారు.

### కుట్రలను గమనించాలి... కుట్రదారులను దూరంపెట్టాలి

"గంజాయి, బ్లేడ్ బ్యాచ్ లను నేరాలు, ఘోరాలు చేసే వ్యక్తుల్ని ప్రోత్సహిస్తూ కొందరు అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్నారు. యాక్సిడెంట్ చేస్తే గాయపడిన వ్యక్తిని ఆస్పత్రికి తీసుకెళ్లాలి... కానీ ఆధారాలు తారుమారు చేసేసి, వ్యక్తులను మార్చేసి కుట్రలు చేసి కేసు మాఫీ చేసేందుకు ప్రయత్నించారు. 44 ఏళ్ల వ్యక్తి చనిపోతే ఇబ్బందేమిటని మాట్లాడతారు. ఇదెక్కడి విడ్డూరం... ఇలాంటి వారిని ఏమనాలి..? పరామర్శల కోసం గంటల పాటు రోడ్లను నిర్బంధించి వెకిలి చేష్టలు చేస్తున్నారు. శాంతి భద్రతలను కాపాడే మహిళా పోలీసు అధికారుల విషయంలోనూ అసభ్యంగా ప్రవర్తించారు. మహిళా పోలీసుల అధికారులను కూడా గొడ్డలి గ్యాంగ్ వేధిస్తోంది. పొగాకు రైతులను పలకరించేందుకు వెళ్లి అక్కడ అరాచకం సృష్టించారు. రౌడీయిజం చేస్తూ రప్పా రప్పా అంటూ రోడ్డుపైకి వచ్చి అడ్డం పడుతున్నారు. బ్రాందీ షాపుల్లో మద్యం తాగి బట్టలు విప్పి అరాచకం సృష్టిస్తున్నారు. గంజాయి బ్యాచ్ అంతా పొగాకు నాశనం చేశారు. రైతులు ఆవేదన వారికి పట్టడం లేదు. ఓ దుకాణాన్ని కూడా ధ్వంసం చేశారు. ఓ వ్యక్తి వీళ్ల కుమ్ములాటలో గాయపడి ఆస్పత్రిలో చనిపోయారు. సభ్యతగా వ్యవహరించాల్సిన కొన్ని రాజకీయ పార్టీలు అసభ్యంగా, బాధ్యతా రాహిత్యంతో ప్రవర్తిస్తున్నాయి. గత పాలనలో అంతా అరాచకం రాజ్యం ఏలింది. ఇప్పుడు ప్రజలకు ఆ పరిస్థితి లేదు. కుట్రలను ప్రజలు గమనించాలి... కుట్రదారులను దూరం పెట్టాలి. ప్రజలు చైతన్యంతో వ్యవహరించాలి."అని సీఎం చంద్రబాబు కోరారు.

### మినీ ముంబై చీరాలకు పూర్వవైభవం తెస్తాం

"చీరాల పేరు వింటేనే ఇక్కడి నేతన్నల నైపుణ్యం గుర్తుకు వస్తుంది. చీరాల పట్టు, కాటన్ చీరలు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందాయి. చీరాల ఖర్చీఫ్‌లు ఒకప్పుడు విదేశాలకు భారీగా ఎగుమతి అయ్యేవి. చేనేత ఉత్పత్తుల్లో ఒకప్పుడు 'మినీ ముంబై'గా పేరొందిన చీరాలకు పూర్వ వైభవం తెస్తాం. పర్యాటకుల్ని ఆకట్టుకునేలా సూర్యలంక, బాపట్ల, చీరాల సముద్ర తీర ప్రాంతాలను తీర్చిదిద్దుతున్నాం. రూ. 97 కోట్ల స్వదేశ్ దర్శన్ నిధులతో సూర్యలంక నుంచి చీరాల వరకు పర్యాటక కారిడార్ ఏర్పాటు చేస్తున్నాం."అని ముఖ్యమంత్రి చెప్పారు. తన ప్రసంగం అనంతరం బాపట్ల జిల్లాలో వివిధ శాఖలకు చెందిన అధికారుల పని తీరుపై తన వద్దనున్న నివేదికను ప్రజలకు చదివి వినిపించారు. చక్కగా పని చేసిన వారిని ప్రజలు అభినందించాలని సూచించారు. సంతృప్తికరంగా పని చేయని అధికారులను పనితీరు మరింత మెరుగు పరుచుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా వివిధ స్టాళ్లను సీఎం చంద్రబాబు సందర్శించారు. సీబీఎన్ జీవిత చరిత్రను ఆవిష్కరిస్తూ మహతి అనే యువతి 40 పెన్సిళ్లతో రూపొందించిన మైక్రో ఆర్ట్ ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. బాపట్ల, సూర్యలంక సహా జిల్లాలోని వివిధ బీచ్ ల సమాచారాన్ని ప్రజలకు అందించేలా రూపొందించిన బే ఆఫ్ బాపట్ల వెబ్ సైట్, హ్యాండ్ బుక్ ను సీఎం విడుదల చేశారు. బాపట్ల లీప్స్ పేరుతో వివిధ రంగాల్లో యువతకు అందించే శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. చేనేత రంగ అభివృద్ధికి సంబంధించి ఫ్యాబ్ ఇండియా సహా నాలుగు సంస్థలతో సీఎం చంద్రబాబు సమక్షంలో అధికారులు ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ కార్యక్రమానికి మంత్రులు సవిత, గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, బాపట్ల జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు.

# ఏపీ అభివృద్ధిలో సీఏల పాత్ర అత్యంత కీలకం:

మొదటిపేజీ తరువాయి

డిజిటల్ యుగానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని యువ సీఏలు దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని తెలిపారు. దేశంలో తమకు 191 బ్రాంచీలు ఉన్నాయని ఐసీఐఏ అధ్యక్షులు ప్రసన్నకుమార్ చెప్పారు. ప్రభుత్వం భూమి ఇస్తే రాజధానిలో తమ శాఖ ఏర్పాటు చేసేందుకు సిద్ధమని ఆయన పేర్కొన్నారు. అమరావతిలో రాబోయే 50 ఏళ్లకు సరిపోయే మౌలిక వసతులను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని తెలిపారు. ఇంత మంచి నగరంలో తాము శాఖను ఏర్పాటు చేసుకోవడం ఎంతో అవసరం అని ప్రసన్నకుమార్ తెలిపారు.

# చేనేత సంక్షేమం ప్రభుత్వ లక్ష్యం

- పీపుల్స్ ప్లాజాలో చేనేత ప్రదర్శన ప్రారంభం
- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి

చేనేత కార్మికుల జియో ట్యాగింగ్‌లో తెలంగాణ అగ్రస్థానంలో ఉందన్నారు. ఎఎఊ÷ు ద్వారా యువతకు ఆధునిక చేనేత నైపుణ్య శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. 'నేతన్న భరోసా' కింద ఏడాదికి రూ.18 వేల ఆర్థిక సాయం అందజేస్తున్నామని, 'నేతన్నకు భద్రత' పథకంలో రూ.5 లక్షల బీమా సౌకర్యాన్ని కల్పించినట్లు తెలిపారు. చేనేత రుణమాఫీకి రూ.49.27 కోట్లు విడుదల చేశామన్నారు. చేనేత రంగానికి మొత్తం రూ.980 కోట్లు ప్రభుత్వ విడుదల చేసినట్లు చెప్పారు. వేములవాడ యార్న్ డిపో ద్వారా 3096 మెట్రిక్ టన్నుల నూలు సరఫరా అవుతోందని అన్నారు. పెండింగ్‌లో ఉన్న చేనేత సహకార సంఘాల ఎన్నికల నిర్వహిస్తామన్నారు. రైతన్నకు, నేతన్నకు కాంగ్రెస్ ప్రభుత్వం సమాన ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# విజయ డెయిరీ ఛైర్మన్ పదవికి చలసాని ఆంజనేయులు రాజీనామా

విజయవాడ: విజయ డెయిరీ ఛైర్మన్ పదవికి తెదేపా నేత చలసాని ఆంజనేయులు రాజీనామా చేశారు. పార్టీ అధిష్ఠానం నిర్ణయాన్ని గౌరవిస్తూ ఆయన ఆ పదవి నుంచి వైదొలిగారు. ఈ సందర్భంగా చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ.. పార్టీ నిర్ణయం తనకు శిరోధార్యమన్నారు. మరొకరికి ఛైర్మన్‌గా అవకాశం కల్పించాలనే ఉద్దేశంతోనే చలసాని రాజీనామా చేశారని మంత్రి పార్థసారథి తెలిపారు. తనకు పార్టీ ముఖ్యమని.. పదవులు కాదని ఆయన చెప్పారన్నారు.

చలసాని ఆంజనేయులు పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా నామినేషన్ వేయడంపై తెదేపా అధిష్ఠానం ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఛైర్మన్ పదవిపై ఆలోచించి నిర్ణయం తీసుకుందామని, నామినేషన్ వేయొద్దని సూచించింది. గురువారం ఉదయం వరకూ ఉపసంహరించుకుంటానని చెబుతూనే ఎన్నికల ప్రక్రియలో చలసాని ముందుకెళ్లడంతో మంత్రులు కొల్లు రవీంద్ర, పార్థసారథి ఆయన్ను కలిశారు. పార్టీ నిర్ణయానికి అతీతంగా వెళ్లొద్దని సూచించారు. పార్టీ కావాలో.. పదవి కావాలో నిర్ణయించుకోవాలని అధిష్ఠానం మాటగా చెప్పినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో చలసాని ఆంజనేయులు విజయ డెయిరీ ఛైర్మన్ పదవికి రాజీనామా చేశారు.

# జీఐ ట్యాగ్‌తో కుప్పడం పట్టుకు గుర్తింపు



- చీరాలలో 'నేతన్న సేవలో' పథకం ప్రారంభం
- చేనేత కార్మికులతో సీఎం చంద్రబాబు ముఖాముఖి

వన్ డిస్ట్రిక్ట్--వన్ ప్రొడక్ట్ ద్వారా కుప్పడం పట్టు చీరలకు విశిష్ట గుర్తింపు లభించిందని, జీఐ ట్యాగ్‌తో అమ్మకాలు 30 శాతం పెరిగాయని చేనేత కుటుంబాలు ముఖ్యమంత్రి చంద్రబాబుకు తెలిపారు. 12వ జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని చీరాల నియోజకవర్గం కొత్తపేటలో 'నేతన్న సేవలో' పథకాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన చేనేత మగ్గం యూనిట్‌ను సందర్శించి, యూనిట్ యజమాని బండారు బాలసుబ్రహ్మణ్యంతో పాటు కార్మికులతో సీఎం మాట్లాడారు.

### ఆర్థిక సాయంపై హర్షం

చేనేతల జీవనోపాధి, సంక్షేమ పథకాల అమలుపై చేనేత వర్క్‌షాప్‌లోని కార్మికులతో సీఎం చర్చించారు. ప్రభుత్వం అందిస్తున్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఎంతో ఉపయోగపడుతోందని, రూ.25 వేల ఆర్థిక సాయం కొండంత అండగా నిలిచిందని ధనుంజయరావుతో పాటు ఇతర కార్మికులు వివరించారు. ఖాతాల్లో నగదు జమ అయినట్లు వచ్చిన సమాచారాన్ని సీఎంకు చూపించారు.

### విస్తరణ ప్రణాళికలు

వర్క్‌షాప్ విస్తరణ ద్వారా మరిన్ని మగ్గాలు ఏర్పాటు చేసి మరింత మందికి ఉపాధి కల్పించే ప్రణాళికలను బాలసుబ్రహ్మణ్యం వివరించారు. కోవిడ్ కారణంగా నిలిచిపోయిన పనులను తిరిగి ప్రారంభించనున్నట్లు తెలిపారు.

### నేత కార్మికులకు ప్రోత్సాహం

మగ్గంపై చీర నేస్తున్న తీరును సీఎం ఆసక్తిగా పరిశీలించి కార్మికులను ప్రోత్సహించారు. ప్రభుత్వ సహకారంతో తమ జీవనోపాధికి భరోసా లభించిందని చేనేత కార్మికులు సంతోషం వ్యక్తం చేశారు.

# వివరాల సేకరణను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి,

**•రాష్ట్ర జనగణన సంచాలకులు భారతి హోళ్లికేరి,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 7, 2026:**





జనగణన--2027 కార్యక్రమంలో భాగంగా జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ తయారీకి అవసరమైన గ్రామ డైరెక్టరీ, పట్టణ డైరెక్టరీ వివరాల సేకరణను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర జనగణన సంచాలకులు భారతి హోళ్లికేరి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర జన గణన సంచాలకులు మాట్లాడుతూ భారత ప్రభుత్వ రిజిస్ట్రార్ జనరల్, జనగణన కమిషనర్ కార్యాలయం- న్యూఢిల్లీ, తెలంగాణ రాష్ట్ర జనగణన సంచాలకుల కార్యాలయం మార్గదర్శకాల మేరకు జిల్లాల పరిధిలో అన్ని చార్జ్‌ల పరిధిలో ఫీల్డ్ ఫంక్షనరీలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఈ శిక్షణల ద్వారా సమాచార సేకరణ, నమోదు ప్రక్రియలో ఏకరూపత, ఖచ్చితత్వం, నాణ్యతను నిర్ధారించేందుకు సమగ్ర అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలు, పట్టణాలకు సంబంధించిన విద్య, ఆరోగ్యం, త్రాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, విద్యుత్, రహదారులు, రవాణా, బ్యాంకింగ్ సేవలు, పోస్టల్ సేవలు, వ్యవసాయం, మార్కెటింగ్ సౌకర్యాలు, సామాజిక, ఆర్థిక మౌలిక వసతులు, ప్రభుత్వ సేవలు తదితర అంశాలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని సేకరించి జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ వెబ్ పోర్టల్‌లో నమోదు చేసే విధానంపై క్షేత్ర సిబ్బందికి తగు శిక్షణ అందించాలని తెలిపారు. చార్జ్ అధికారులు తమ పరిధిలోని ఫీల్డ్ ఫంక్షనరీలకు అవసరమైన సాంకేతిక సహకారం అందించడంతో పాటు, వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని ప్రతి గ్రామం, పట్టణానికి సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయాలని సూచించారు. నమోదయ్యే ప్రతి సమాచారం సంపూర్ణంగా, ఖచ్చితంగా, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. హ్యాండ్ బుక్ పార్ట్ - ఎ లో గ్రామ, పట్టణ డైరెక్టరీలు, పార్ట్ - బి లో ప్రాథమిక గణన సారాంశం ఉంటాయని తెలిపారు. మొబైల్ యాప్, వెబ్ పోర్టల్, అవసరమైతే భౌతిక షెడ్యూల్ ద్వారా సమాచార సేకరణ జరుగుతుందని తెలిపారు. ఛార్జ్ అధికారుల బాధ్యతలు, ఫీల్డ్ సిబ్బంది నియామకం, యూజర్ ఐడీల సృష్టి, శిక్షణ నిర్వహణ, ఫీల్డ్ వర్క్ పర్యవేక్షణ, డేటా ధృవీకరణ, గౌరవ వేతనాల పంపిణీ, నిర్ణీత గడువులో పనుల పూర్తి వంటి అంశాలు పొందుపరచబడి ఉంటాయని, డేటా నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, గ్రామ/పట్టణ కోడ్లు సక్రమంగా నమోదు చేయాలని, తప్పనిసరి వివరాలన్నీ నమోదు చేయాలని, డూప్లికేట్ సమాచారం లేకుండా సంబంధిత శాఖల రికార్డులతో సరిపోలే విధంగా సమాచారాన్ని నమోదు చేయాలని తెలిపారు. డేటా భద్రత పరంగా యూజర్ ఐడీ, పాస్‌వర్డ్‌లను గోప్యంగా ఉంచాలని, అధికారిక యాప్, పోర్టల్ మాత్రమే ఉపయోగించాలని, అధికారిక సమాచారాన్ని సోషల్ మీడియా / వ్యక్తిగత మెసేజింగ్ ద్వారా పంచరాదని, పని పూర్తయిన వెంటనే లాగ్ అవుట్ చేయాలని తెలిపారు. అలాగే ఫీల్డ్ స్థాయిలో ఎదురయ్యే సమస్యల పరిష్కారం కోసం సహాయ వ్యవస్థ అందుబాటులో ఉంటుందని తెలిపారు.

జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ నుండి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మొహమ్మద్ విలాయత్ అలీ, సంబంధిత అధికారులు హాజరయ్యారు. అనంతరం జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ జనగణన హ్యాండ్‌బుక్ భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల రూపకల్పన, మౌలిక వసతుల అభివృద్ధి, విధాన నిర్ణయాలు, పరిశోధనలకు ప్రామాణిక సమాచార గ్రంథంగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ ప్రక్రియలో భాగస్వాములైన అన్ని చార్జ్ అధికారులు, ఫీల్డ్ ఫంక్షనరీలు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి, సమాచార సేకరణ, వెబ్ పోర్టల్‌లో నమోదు ప్రక్రియను నిర్దేశిత గడువులోగా విజయవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాకు సంబంధించిన గ్రామీణ, పట్టణ ప్రాంతాల సామాజిక, ఆర్థిక, మౌలిక వసతులపై సమగ్ర సమాచారాన్ని అందుబాటులోకి తీసుకువచ్చి, భవిష్యత్ ప్రణాళికాబద్ధ అభివృద్ధికి బలమైన పునాది అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నరేంద్ర రాథోడ్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, ముఖ్య ప్రణాళిక అధికారి, ఉప గణాంక అధికారి రాజేందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముచ్చర్ల గ్రామ సభలో ఫార్మా సిటీ భూసేకరణకు గ్రామస్థుల స్పష్టమైన వ్యతిరేకత





**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి శ్రీకాంత్ గుప్తా (ఆగస్ట్ 7)**

రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం ముచ్చర్ల గ్రామంలో టీజిఐఐసి ఆధ్వర్యంలో ఫార్మా సిటీ కోసం ప్రతిపాదించిన 301 ఎకరాల భూసేకరణ అంశంపై శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సమావేశంలో రెవెన్యూ, పోలీసు, టీజిఐఐసి అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గ్రామ సభలో మాట్లాడిన ముచ్చర్ల గ్రామ పంచాయతీ సర్పంచ్ ఊటు పద్మతో పాటు పలువురు గ్రామస్థులు, ఇప్పటికే ముచ్చర్ల గ్రామ పరిధిలో పరిశ్రమల కోసం భారీ స్థాయిలో భూములు సేకరించారని, ఇకపై తమ వ్యవసాయ భూములను ఇవ్వడానికి సిద్ధంగా లేమని స్పష్టం చేశారు. వ్యవసాయ భూములే తమ జీవనాధారమని, రైతుల అభిప్రాయాలను ప్రభుత్వం గౌరవించాలని కోరారు.

గ్రామస్థులు తమ అభ్యంతరాలు, సూచనలను అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, అధికారులు వాటిని నమోదు చేసుకుని ప్రభుత్వ నిబంధనలు, చట్టపరమైన విధానాల ప్రకారం తదుపరి చర్యలు కొనసాగుతాయని తెలిపారు.

ఈ గ్రామ సభలో కందుకూరు ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, తహసీల్దార్ గోపాల్, ఆర్డీఓ కార్యాలయ డిప్యూటీ తహసీల్దార్ రాజు, ఇబ్రాహీంపట్నం ఏసీపీ రాజు, టీజిఐఐసి డిప్యూటీ జోనల్ మేనేజర్ ఉమ మహేష్, ముచ్చర్ల గ్రామ పంచాయతీ సర్పంచ్ ఊటు పద్మ, సాయిరెడ్డిగూడ గ్రామ సర్పంచ్ కొంగళ్ల అనితతో పాటు ఇతర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కడ్తాల్ పోలీస్ స్టేషన్‌లో బదిలీ సిబ్బందికి ఘన వీడ్కోలు

**•ప్రజాసేవే పోలీసుల ప్రధాన బాధ్యత: ఇన్‌స్పెక్టర్ సైదిరెడ్డి**

**జనసముద్రం ప్రతినిధి శ్రీకాంత్ గుప్తా , కడ్తాల్ (ఆగష్టు 7)**



కడ్తాల్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న ఏడుగురు పోలీసు సిబ్బందికి శుక్రవారం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బదిలీ అయిన సిబ్బందిని శాలువాలు, పూలమాలలతో సన్మానించి వారి సేవలను కొనియాడారు.

కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కడ్తాల్ ఇన్‌స్పెక్టర్ సైదిరెడ్డి మాట్లాడుతూ, కడ్తాల్ పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది క్రమశిక్షణ, నిబద్ధతతో ప్రజలకు సేవలందించారని ప్రశంసించారు. పోలీసులు ఎక్కడ విధులు నిర్వహించినా ప్రజల పట్ల బాధ్యతతో, నిజాయితీతో వ్యవహరించాలని, పేదలకు న్యాయం చేయడం పోలీసు శాఖ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. బదిలీ అయిన సిబ్బంది కొత్త విధి నిర్వహణ ప్రాంతాల్లో కూడా అదే సేవా స్ఫూర్తితో పనిచేసి శాఖకు, ప్రజలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

బదిలీ అయిన సిబ్బంది కడ్తాల్ పోలీస్ స్టేషన్‌లో తమకు లభించిన సహకారం, అనుభవాలను గుర్తు చేసుకుంటూ స్టేషన్ అధికారులు, సహచర సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

**బదిలీపై వెళ్లిన సిబ్బంది:**

హెడ్ కానిస్టేబుల్ నాగరాజు,
హెడ్ కానిస్టేబుల్ రాములు,కానిస్టేబుల్ రామకోటి,
కానిస్టేబుల్ సురేష్,
కానిస్టేబుల్ శివదత్త,
మహిళా కానిస్టేబుల్ దివ్యవాణి,
మహిళా కానిస్టేబుల్ సుమిత్ర

ఈ కార్యక్రమంలో ఎస్ఐలు వరప్రసాద్, చంద్రశేఖర్ తో పాటు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# బోనాల సందర్భంగా మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న జువ్వాడి నర్సింగ్‌రావు

**మెట్‌పల్లి, జనసముద్రం ప్రతినిధి:**





ఆషాడ మాస బోనాల సందర్భంగా మెట్‌పల్లి పట్టణంలోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయాన్ని తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ శ్రీ జువ్వాడి నర్సింగ్‌రావు దర్శించుకుని అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజల్లో పాల్గొని కోరుట్ల నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు.

అనంతరం వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. మొక్కలను నాటి వాటిని సంరక్షించడం ద్వారా భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ వైస్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల్లోని నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

# వెలుగులతో సాయిరెడ్డిగూడ..!





**•వీధి దీపాల ఏర్పాటు చేసిన సర్పంచ్ కొంగళ్ల అనిత**

**•ఉపసర్పంచ్ సకీలాల శ్రీను పర్యవేక్షణలో విద్యుత్ స్తంభాలకు సీరియల్ నంబర్ల నమోదు**

**కందుకూర్ న్యూస్ జనసముద్రం (ఆగస్ట్ 7)**

గ్రామ ప్రజల సౌకర్యార్థం సాయిరెడ్డిగూడ గ్రామంలో వీధి దీపాల ఏర్పాటు పనులను గ్రామ సర్పంచ్ కొంగళ్ల అనిత ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ పనులను ఉపసర్పంచ్ సకీలాల శ్రీను స్వయంగా పర్యవేక్షించారు.

విద్యుత్ శాఖ సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ గ్రామంలోని విద్యుత్ స్తంభాలకు సీరియల్ నంబర్లు నమోదు చేయించడం ద్వారా భవిష్యత్తులో నిర్వహణ, మరమ్మతుల పనులు వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకున్నారు.

గ్రామంలో వీధి దీపాల ఏర్పాటు వల్ల రాత్రివేళల్లో ప్రజలకు మెరుగైన వెలుతురు అందడంతో పాటు, మహిళలు, విద్యార్థులు, వృద్ధులు సురక్షితంగా రాకపోకలు సాగించేందుకు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

గ్రామాభివృద్ధి కోసం ప్రజా అవసరాలకు ప్రాధాన్యం ఇస్తూ చేపడుతున్న ఈ కార్యక్రమాలు సాయిరెడ్డిగూడలో మౌలిక సదుపాయాల మెరుగుదలకు దోహదపడుతున్నాయని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# గ్రామ ప్రజల సమస్య పరిష్కారమే దేయంగా నిత్యం అందుబాటులో ఉంటా

**•సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు**

**వెల్దండ,ఆగస్టు,8(జనసముద్రం న్యూస్)**





వర్షాకాలంలో రోడ్లపై వర్షపు నీరు నిలవకుండా అండర్ డ్రైనేజీ కాలువలోకి సఫీగా వెళ్లేలా చేర్కూర్ గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు మరియు ఐదవ వార్డ్ మెంబర్ కుమారస్వామి శుక్రవారం ఐదవ వార్డులో ప్రత్యేక మరమ్మతు పనులను చేపట్టారు,అనంతరంసర్పంచ్ శ్రీనివాసులు మాట్లాడుతూవర్షం పడినప్పుడు నీరు రోడ్లపై నిలిచిపోతే దోమలు వ్యాపించి ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉందన్నారు, ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, వర్షపు నీరు ఎక్కడికక్కడ డ్రైనేజీల్లోకి మళ్లేలా ముందస్తు చర్యగా ఈ మరమ్మతులు చేయిస్తున్నట్లు తెలిపారు,వర్షాకాలం పూర్తయ్యే వరకు పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారిస్తామని, ప్రజలు ఎవరు రోడ్లపై చెత్తవేయకూడదని విజ్ఞప్తి చేశారు, ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ బలురాజు,వార్డ్ మెంబర్లు పురుగుల లాలయ్య, సామ కుమారస్వామి, పురుగుల రమేష్,కేశమోని జంగయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

# నాణ్యమైన ఓటర్ జాబితా తయారే ధ్యేయం

**•ఎస్. ఐ. ఆర్. ప్రత్యేక అబ్జర్వర్ గౌరవ్ ఉప్పల్**

**జనసముద్రం న్యూస్ కోహెడ ఆగస్టు 7: ( కోహెడ ప్రసాదరావు)**



నాణ్యమైన ఓటర్ జాబితా తయారీ ముఖ్యమని ఎస్ .ఐ .ఆర్. ఉమ్మడి జిల్లా స్పెషల్ అబ్జర్వర్ గౌరవ్ ఉప్పల్ అన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా ఎస్ ఐ ఆర్ ప్రత్యేక అబ్జర్వర్ గా నియమించబడిన గౌరవ్ ఉప్పల్ శుక్రవారం జిల్లాలో పర్యటించారు. ముందుగా ఐడిఓసికి చేరుకున్న ఆయనకు జిల్లా కలెక్టర్ కె. హైమావతి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన కలెక్టరేట్ మినీ సమావేశం మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి, రిటర్నింగ్ అధికారులు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు బిఎల్వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లాలో ఎస్ ఐ ఆర్ కార్యక్రమం అమలు చేసిన తీరు వివరించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో 5 జూన్ 2026 నుండి ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా పున: పరిశీలన కార్యక్రమాన్ని చేపట్టి రాజకీయ పార్టీల బూత్ లెవెల్ ఏజెంట్ల సమక్షంలో ఎన్నికల బూత్ లెవెల్ ఆఫీసర్స్ ద్వారా ఇంటింటికీ ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేసి ఆ ఫారాల ద్వారా ఓటర్ల వివరాలను సేకరించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 100%. ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా పున: పరిశీలన పూర్తయిందని తెలిపారు. 87.97% ఓటర్ల ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పూర్తయిందని, మిగతా 12.3శాతంలో ఆబ్సెంట్ ఓటర్లు, షిఫ్టెడ్ ఓటర్లు, డెత్ ఓటర్లు ఉన్నారని ప్రొజెక్టర్ ద్వారా వివరించారు.

ఈ సందర్భంగా గౌరవ్ ఉప్పల్ మాట్లాడుతూ, ఎస్ ఐ ఆర్ ప్రక్రియ ముఖ్య ఉద్దేశం నాణ్యమైన ఓటర్ జాబితా తయారు చేయడం అని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటరు అతి ముఖ్యమైన పాత్ర వహిస్తారని అందుకే కేంద్ర ఎన్నికల సంఘం ూ×= ను చేపట్టి బోగస్ ఓటర్లు లేకుండా పరిపూర్ణమైన ఓటర్ జాబితాను సిద్ధం చేస్తుందని తెలిపారు. షిఫ్టెడ్ ఓటర్లు, డెత్ ఓటర్లు, ఆబ్సెంట్ ఓటర్లను గుర్తించేటప్పుడు జాగ్రత్తలు తీసుకొని క్షేత్రస్థాయిలో రెండు, మూడు సార్లు పరిశీలించి పక్కింటి వారి సంతకం తీసుకొని నిర్ణయానికి రావాలని అన్నారు. అదేవిధంగా సేకరించిన డాటా ఆన్లైన్లో పొందుపరిచేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, డ్రాఫ్ట్ ఓటర్ జాబితా నమోదు అనంతరం స్వీకరించే అభ్యంతరాలను మరొకసారి క్షేత్రస్థాయిలో పరిశీలించి తప్పులు లేకుండా ఏ ఒక్క ఓటరు మిస్ కాకుండా ఓటర్ జాబితా తయారీకి అధికారులు కృషి చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, బి ఎల్ ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# వనమహోత్సవంలో పాల్గొన్న చైర్మన్ పత్యనాయక్.

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**



ఆమనగల్ మున్సిపాలిటీ సంకటోని పల్లి గ్రామంలో వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటిన అమనగల్ మున్సిపాలిటీ చైర్మన్ పత్య నాయక్ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి ప్రకృతిని కాపాడుతూ కరువును నివారించాలని పత్య నాయక్ చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాఘవేందర్ రెడ్డి,మేనేజర్ ఆంజనేయులు. టౌన్ ప్లానింగ్ ఆఫీసర్. మున్సిపల్ ఏఈ .కౌన్సిలర్లు ఎనమల రమేష్,మొక్తాల వెంకటయ్య,నాగిళ్ళ జగన్ ,అనుష శ్రీశైలం. రమేష్.రామకృష్ణ షర్ఫు.మహబూబ్. మున్సిపాలిటీ సిబ్బంది. యువజన సంఘాల నాయకులు సురేష్ నాయక్. మహేష్. తదితరులు పాల్గొన్నారు.

## తక్కువ నీటి అవసరంతో ఎక్కువ దిగుబడి వచ్చే పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలి,

- రాష్ట్ర నీటిపారుదల, ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 7, 2026:**





ఎల్ నినో ప్రభావంతో లోటు వర్షపాతం సూచిస్తున్నందున రైతులు తక్కువ నీటి అవసరంతో ఎక్కువ దిగుబడి వచ్చే ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని రాష్ట్ర నీటిపారుదల, ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వానాకాలం సాగు, వన మహోత్సవం, పంట కుంటలు, స్మార్ట్ రేషన్ కార్డుల అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న ఎల్ నినో ప్రభావంతో లోటు వర్షపాతం నమోదు అయ్యే అవకాశం ఉన్నందున రైతులు వరి మినహా తక్కువ నీటి అవసరం ఉన్న ఆరుతడి పంటలు సాగు చేసే విధంగా దృష్టి సారించాలని తెలిపారు. ఆ దిశగా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించి ప్రత్యామ్నాయ పంటలకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. జిల్లాల వారీగా పరిశీలించగా 3 జిల్లాలలో అధిక వర్షపాతం, 21 జిల్లాలలో సాధారణ వర్షపాతం, 9 జిల్లాలలో లోటు వర్షపాతం నమోదయిందని, మండలాల వారీగా 126 మండలాలలో అధిక వర్షపాతం, 282 మండలాలలో సాధారణ వర్షపాతం, 205 మండలాలలో లోటు, 8 మండలాలలో భారీ లోటు వర్షపాతం నమోదయిందని తెలిపారు. భూగర్భ జలాల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ సాగు అవసరాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్రంలో వానాకాలం 2026 లో సాధారణ సాగు విస్తీర్ణం 1 కోటి 32 లక్షల 38 వేల 714 ఎకరాల కాగా తుది సాగు విస్తీర్ణం 1 కోటి ఎనిమిది లక్షల 22 వేల 389 ఎకరాలుగా ఉందని తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా 99.81 లక్షల ఎకరాలలో పంటల సాగు జరిగిందని, పత్తి సుమారు 47.25 లక్షల ఎకరాలు, పప్పు ధాన్యాలు సుమారు 6.14 లక్షల ఎకరాలు, నూనె గింజలు సుమారు 3.76 లక్షల ఎకరాలు, చెరుకు సుమారు 38 వేల 149 ఎకరాలు, కూరగాయలు సుమారు 43 వేల 802 ఎకరాలలో సాగు జరుగుతుందని తెలిపారు. జూలై నెలలో నిర్వహించిన విత్తన మేళాల ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, 3 వేల 116 మంది రైతులు వివిధ పంటలకు సంబంధించిన విత్తనాలు కొనుగోలు చేశారని తెలిపారు. వానాకాలం సాగు అవసరాల కోసం గోదావరి, కృష్ణా బేసిన్లలోని ప్రాజెక్టుల ద్వారా సాగునీటి విడుదలకు కార్యాచరణ సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు.

### వన మహోత్సవం

2026 వన మహోత్సవం క్రింద రాష్ట్ర వ్యాప్తంగా 16.06 కోట్ల మొక్కలు నాటే లక్ష్యాన్ని నిర్దేశించగా ఇప్పటి వరకు 6.28 కోట్ల మొక్కలు నాటడం/ పంపిణీ చేయడం ద్వారా 39 శాతం ప్రగతి సాధించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా నర్సరీల్లో 16.29 కోట్ల మొక్కలు అందుబాటులో ఉన్నాయని, అవెన్యూ ప్లాంటేషన్ క్రింద 176.959 కిలోమీటర్ల మేర రహదారుల వెంట, కాలువ కట్టలు, చెరువుగట్లు, వ్యవసాయ భూముల కట్టల వెంట మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. బ్లాక్ ప్లాంటేషన్ లో సామాజిక, వ్యవసాయ, చెరువు శిఖం, ప్రభుత్వ భూములు, స్మృతి వనాలు, డంపింగ్ యార్డు, స్మశాన వాటిక లలో, సంస్థాగత ప్లాంటేషన్ లో ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, కళాశాలలు, పాఠశాలలు, హౌసింగ్ కాలనీలు, ఆసుపత్రులు, ఇతర సంస్థలలో, ఇంటి ఆవరణలలో, పారిశ్రామిక ప్రాంతాలలో మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ క్రమంలో వివిధ ప్రభుత్వ శాఖలకు మొక్కలు నాటేందుకు లక్ష్యాలను నిర్దేశించడం జరిగిందని, నాటిన ప్రతి మొక్కను తప్పనిసరిగా ం+ఖీవీ×ూ పోర్టల్‌లో జియో ట్యాగింగ్ చేసి, వాటి మనుగడ శాతాన్ని నిరంతరం నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.

### సమగ్ర వ్యవసాయ క్షేత్ర చెరువులు

స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో సమగ్ర వ్యవసాయ క్షేత్ర చెరువుల పథకం పనులను వేగవంతం చేయాలని తెలిపారు. రాష్ట్రంలోని 31 జిల్లాలలో 13 వేల 46 క్షేత్ర చెరువుల నిర్మాణాన్ని లక్ష్యంగా నిర్దేశించగా ఈ నెల 15 నాటికి అన్ని పనులను ప్రారంభించి పూర్తి స్థాయిలో అమలు చేయాలని ఆదేశించారు. "ఒకే చెరువు -- ఆరు రకాల జీవనోపాధులు" అనే భావనతో నీటిపారుదల, చేపల పెంపకం, పాడి పరిశ్రమ, కూరగాయల సాగు, పశు గ్రాస అభివృద్ధి, సేంద్రీయ ఎరువుల తయారీ వంటి కార్యక్రమాల ద్వారా మహిళా రైతుల ఆదాయాన్ని పెంచేలా శాఖల మధ్య సమన్వయంతో పని చేయాలని సూచించారు.

### స్మార్ట్ రేషన్ కార్డుల అమలు

పౌర సరఫరాల వ్యవస్థను మరింత పారదర్శకంగా, భద్రతాయుతంగా మార్చేందుకు ప్రభుత్వం తెలంగాణ స్మార్ట్ రేషన్ కార్డులను ప్రవేశపెడుతుందని తెలిపారు. డిజిటల్ సంతకం, హోలోగ్రామ్, వాటర్‌మార్క్, ఎన్‌క్రిప్టెడ్ క్యు.ఆర్. కోడ్, యు.వి. లోగో తదితర అత్యాధునిక భద్రతా ఫీచర్లతో స్మార్ట్ రేషన్ కార్డులను రూపొందించడం జరిగిందని తెలిపారు. మొత్తం 1 కోటి 6 లక్షల 20 వేల 92 రేషన్ కార్డుల ద్వారా 3 కోట్ల 42 లక్షల 57 వేల 109 మంది లబ్ధిదారులకు ప్రతినెల 2.16 లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా 16 లక్షల 32 వేల 810 రేషన్ కార్డులు జారీ చేయడం జరిగిందని తెలిపారు.

వర్షపాతం, భూగర్భ జలాలు, పంటల సాగు, విత్తనాల లభ్యత, సాగునీటి పరిస్థితులను జిల్లా స్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని, వన మహోత్సవం లక్ష్యాలను నిర్ణీత గడువులో పూర్తి చేయడంతో పాటు ప్రతి మొక్కను జియో ట్యాగింగ్ చేసి మనుగడను పర్యవేక్షించాలని సూచించారు. సమగ్ర వ్యవసాయ క్షేత్ర చెరువుల పనులను వేగవంతం చేసి, తెలంగాణ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు.

జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ శాంతారామ్ జిల్లా అటవీ అధికారి కిషన్ జాదవ్, జిల్లా అదనపు కలెక్టర్లు, పి.చంద్రయ్య, వి.రాములు, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మొహమ్మద్ విలాయత్ అలీ లతో కలిసి హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల జిల్లా అధికారులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో వానాకాలం సాగు, వన మహోత్సవం, పంట కుంటలు, స్మార్ట్ రేషన్ కార్డుల అమలు అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పంటల మార్పు, ప్రత్యామ్నాయ పంటల సాగు, లోటు వర్షపాతంపై రైతులకు వివరించాలని, శాఖల వారిగా కేటాయించిన వనమహోత్సవం లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా సాధించే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. పంట కుంటల నిర్మాణం, స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియలను సమర్ధవంతంగా చేపట్టాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోటీ తత్వ ప్రపంచీకరణ సాంకేతిక కళకు అనుగుణంగా మారాలి

- పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ శ్రీనివాస్

**జన సముద్రం న్యూస్, కోహెడ ఆగస్టు 7: (కోహెడ ప్రసాదరావు)**



ప్రస్తుత పోటీ తత్వ ప్రపంచీకరణ లో సాంకేతిక కళకు అనుగుణంగా చేనేత కార్మికులు మారాలని పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ గూడూరి శ్రీనివాస్ అన్నారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా అధికారుల కార్యాలయం లో నిర్వహించిన సమావేశముల ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రస్తుత రోజుల్లో చేనేతపై ఆధారపడి జీవించే వారి జీవితాలు చాలా దుర్భరంగా ఉన్నాయని ఆయన ఆవేదన చెందారు. కష్టానికి తగిన గిట్టుబాటు కూలీ లభించక చాలీచాలని వేతనాలతో జీవితాలను గడుపుతున్నారని అన్నారు. చేనేత కార్మికులు తమ వస్త్ర తయారీ లో మంచి నేర్పు నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారని ఆయన అభినందించారు. ప్రస్తుత పోటీ తత్వ ప్రపంచంలో చేనేత కార్మికులు మరింత అధునాతన సాంకేతిక పరిజ్ఞానముతో వస్త్ర పరిశ్రమలో నైపుణ్యాన్ని సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు జిల్లాస్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహించి అందులో గెలుపొందిన వారికి బహుమతులను ప్రశంసా పత్రాలను జ్ఞాపికలను అందించారు. చేనేత సహకార సంఘాల్లో పనిచేస్తున్న సీనియర్ నేత కార్మికులను శాలువాలతో సన్మానించి వసంతా పత్రాలను అందజేశారు. ఇంకా ఈ కార్యక్రమాల్లో చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు బి. బిచ్చయ్య, జిల్లాలోని వివిధ మండలాలలో నుండి విచ్చేసిన చేనేత సహకార సంఘ అధ్యక్షులు బాధ్యులు కార్మికులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా అదనపు గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఆగస్టు 8**




ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ కాలనీ లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో రౌండ్ టేబుల్ ఇండియా ఫౌండేషన్ వారి సిఎస్ఆర్ నిధులతో నూతనంగా నిర్మించిన 2 అదనపు తరగతి గదుల భవనం ను ఎంఈఓ రవీందర్ రాజు త్రిజా మాజీ కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్ నార్నె శ్రీనివాసరావు గారు, ఫౌండేషన్ ప్రతినిధులు, ఉపాధ్యాయులు , విద్యార్థులతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన అరెకపూడి గాంధీ ఈ సందర్భంగా పి ఎ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ రౌండ్ టేబుల్ ఇండియా ఫౌండేషన్ వారి సిఎస్ఆర్ నిధులతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన 2 అదనపు తరగతి గదులను ఈ రోజు ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, శుక్రవారం రోజున పాఠశాల కు పండుగ రోజు అని , విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని వారి బంగారు భవిష్యత్తుకు పునాది లాంటిది ప్రాథమిక విద్య అని, మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. అన్ని హంగులతో ,సకల సౌకర్యాలతో, కొత్త సొగసుల తో భవనం ను నిర్మించడం జరిగినది అని, పిల్లలకు ప్రశాంతమైన వాతావరణంలో చదువుకునే విధంగా నిర్మించడం జరిగినది , సి ఎస్ ఆర్ ప్రతినిధులు దేవుడితో సమానం అని, ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారు అని, సామాజిక బాధ్యత గా ప్రతి ఒక్కరూ సేవ చేయాలని, పిల్లలు చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, సమాజంకు మంచిపేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని, విద్యార్థులు ఒక మంచి లక్ష్యం ఏర్పరచుకొని, మంచి క్రమ శిక్షణ, ఏకాగ్రతతో, సడలని పట్టుదలతో ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి విద్యారంగానికి ఎంతగానో కృషి చేస్తున్నారు అని, మియాపూర్ 10 ఎకరాలలో 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ యంగ్ ఇండియన్ పాఠశాలకు ఇటీవలే శంకుస్థాపన చేసుకోవడం జరిగినది అని, త్వరలోనే పనులు ప్రారంభించుకోవడం జరుగుతుంది అని, మరియు కొండాపూర్ మరియు చందానగర్ లో కోర్ అర్బన్ పాఠశాలలను ఏర్పాటు చేయడం జరుగుతుంది అని, అన్ని ప్రభుత్వ పాఠశాలలను అన్ని హంగులతో ,సకల సౌకర్యాలతో తీర్చిదిద్దుతామని, ప్రవేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దుతామని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు, తన వంతు సహాయ సహకారాలు అందిస్తాన ని, మీకు అన్ని విధాలుగా అండగా ఉంటామని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రౌండ్ టేబుల్ ఇండియా ఫౌండేషన్ సభ్యులు నాగలక్ష్మి మరియు ఉపాధ్యాయులు,విద్యార్థులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అణగారిన వర్గాల ఆశాజ్యోతి ఆరోగ్యశ్రీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా





**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 07**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ అణగారిన వర్గాల ఆశాజ్యోతి ఆరోగ్యశ్రీ ప్రధాత ఆదేశాల మేరకు

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి పుట్ట రవి మాదిగ ఆధ్వర్యంలో

ఆరోగ్యశ్రీ ఆవిర్భావ సందర్భంగా

ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి అందేశామ్యేలు మాదిగ ఆధ్వర్యంలో

గవర్నమెంట్ హాస్పిటల్ లో పండ్లు పంపిణీ చేయడం జరిగింది

అలాగే వృద్ధుల ఆశ్రమంలో వృద్ధులకు పండ్లను పంపిణీ చేయడం జరిగింది

పేద కుటుంబాలచెందిన చిన్న పిల్లల గుండెజబ్బుల నివారణ చికిత్స కోసం పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు చేసిన పోరాటం ఫలితమే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని సామాజిక ఆరోగ్య చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచింది కేవలం కుల రిజర్వేషన్ల కోసమే కాకుండా మానవతా దృక్పథంతో ఆయన చేసిన ఈ ఉద్యమం ఎందరో పేద చిన్నారుల ప్రాణాలను కాపాడింది ఈ పోరాటంలో ఆయన పోషించిన కీలక పాత్ర మరియు ప్రస్థానం ఉద్యమానికి మూలం 2004లో జరిగిన సంఘటన నసీమా అనే ముస్లిం బాలిక ఉదాహరణతో 2004లో ఖమ్మం జిల్లా మధిరకు చెందిన నసీమ అనే చిన్న పిల్లలకు గుండె రథం పడ్డది ఆపరేషన్ కొరకు డబ్బులు లేకపోతే ఆ కుటుంబం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారిని కలవడం జరిగింది అప్పుడు ఆయన స్వర్గీయ ఉమ్మడి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డిని కలిసి పోరాటం ద్వారా ఆరోగ్యశ్రీని స్థాపించేలాగా ప్రభుత్వానికి కళ్ళు తెరిపించిన గొప్ప పోరాట యోధుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ప్రతి సంవత్సరం ఆగస్టు 7న ఆరోగ్య శ్రీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకోవాలని తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో దాసరి దేవచంద్రన్ పాటి సాగర్ అందే చంద్రం మార్వాడి నరసయ్య తదితరులు పాల్గొన్నారు అందే సామ్యూల్ మాదిగ ఎమ్మార్పీఎస్ ఇంచార్జి ఎల్లారెడ్డిపేట

## ఘనంగా 'శ్రీరామ హృదయం' నగర సంకీర్తన

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 07**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేటలోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయంలో శుక్రవారం "శ్రీరామ హృదయం" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆలయ అర్చకులు బిటుకూరి గోపాల ఆచార్యులు నగర సంకీర్తన నిర్వహించి అనంతరం ప్రత్యేక పూజలు, అర్చనలు చేశారు. కార్యక్రమంలో భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొని శ్రీరామనామ సంకీర్తనలో పాల్గొన్నారు.

అపర రామానుజులు, పద్మభూషణులు, పరమహంస పరివ్రాజకాచార్యులు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి 70వ తిరునక్షత్ర మహోత్సవం నవంబర్ 8న దీపావళి రోజున జరగనున్న నేపథ్యంలో లోకక్షేమార్థం పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించాలని పెద్దలు నిర్ణయించినట్లు తెలిపారు.

అందులో భాగంగా సత్సంగము కార్యక్రమాన్ని 29-07-2026 నుంచి 26-10-2026 వరకు 90 రోజులపాటు ఇంటింటా నిర్వహించాలని నిర్ణయించారు. ప్రతిరోజూ సాయంత్రం 6 గంటలకు శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం, ఆచార్యుల శ్రీసూక్తి వినడం వంటి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు.

"శ్రీరామ హృదయం" కార్యక్రమం ద్వారా యాంత్రిక జీవితంలో మానవీయ విలువలు, ప్రేమ, ఆప్యాయత, సఖ్యత, గౌరవం, స్నేహభావం కుటుంబాల్లోనూ సమాజంలోనూ పెంపొందాలని నిర్వాహకులు పేర్కొన్నారు. శ్రీరామచంద్రుడిని హృదయంలో నిలుపుకొని, ఆయన ఆదర్శాలను ఆచరించాలనే సందేశాన్ని భక్తులకు అందించారు.

ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి సభ్యులు, గోదా గోష్ఠి మహిళలు, భక్తులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## సి.ఎం.ఆర్, బియ్యం డెలివరీలను వేగవంతం చేసి నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలి,

- మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 7, 2026:**



జిల్లాలో సి.ఎం.ఆర్,బియ్యం డెలివరీలను వేగవంతం చేసి నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. శుక్రవారం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని అదనపు కలెక్టర్ (రెవెన్యూ)ఛాంబర్ లో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ, ఎ.సి.ఎస్.ఓ. లతో కలిసి రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు, జిల్లాలో సిఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) డెలివరీలలో వెనుకబడిన రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)వి. రాములు, మాట్లాడుతూ లక్ష్యసాధనలో వెనుకబడిన రైస్ మిల్లర్లు సిఎంఆర్ డెలివరీలను వేగవంతం చేసి, నిర్దేశిత కార్యాచరణ ప్రకారం పూర్తి చేయాలని తెలిపారు. సి,ఎం.ఆర్, డెలివరీలలో ఎలాంటి జాప్యం లేకుండా సంబంధిత అధికారులు, మిల్లర్లు సమన్వయంతో పని చేయాలని సూచించారు. నిర్ణీత గడువులోగా సి.ఎం.ఆర్, బియ్యం డెలివరీలను పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మూడు బొమ్మల మేడిపల్లిలో వైభవంగా మహాలక్ష్మి అమ్మవారి బోనాలు

**జన సముద్రం న్యూస్ కోరుట్ల నియోజకవర్గం ఆగస్టు 7 :**



మెట్‌పల్లి మండలంలోని మూడు బొమ్మల మేడిపల్లి గ్రామంలో మహాలక్ష్మి అమ్మవారి బోనాల పండుగ ఘనంగా నిర్వహించబడింది. ద్యావతి జంగా జయప్రకాష్ రాజ్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు ఈ వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలను శిరస్సున ధరించి, పోతురాజుల విన్యాసాలు, డప్పు చప్పుళ్ల మోత నడుమ ఊరేగింపుగా వెళ్లే దృశ్యం గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపింది. ఈ సందర్భంగా అమ్మవారికి బోనాలను నైవేద్యంగా సమర్పించి, తమ గ్రామాన్ని, ప్రజలను చల్లగా చూడాలని పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో గ్రామ సర్పంచ్ కదరి రాజేష్, ఉప్ప సర్పంచ్ బందిల గణేష్, వార్డు మెంబెర్స్ పింజరి హరీష్, పిసు నరేష్, మేడిపల్లి బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పింజరి బొర్రయ్య, పింజరి రమేష్, బొబ్బిలి ప్రశాంత్, గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.

# ప్రభుత్వ పథకాలు ప్రతి అర్హుడికి సమయానికి అందాలి.. అదే కూటమి ప్రభుత్వ లక్ష్యం: రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

- మట్టం శ్యామ్ సుందర్ ఆధ్వర్యంలో కొత్తవలసలో ఇంటింటి పర్యటన -- చిట్టం మురళి నివాసానికి స్వయంగా వెళ్లిన జీసీసీ చైర్మన్ -- హేక్టగుడ బ్రిడ్జి సమస్యపై అధికారులతో వెంటనే మాట్లాడి చర్యలు ప్రారంభం

**అనంతగిరి జనసముద్రం న్యూస్ ఆగస్టు 08**





అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం ఎగువశోభ పంచాయతీ పరిధిలోని కొత్తవలస గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలును ప్రత్యక్షంగా పరిశీలించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, రాష్ట్ర జీసీసీ చైర్మన్ శ్రీ కిడారి శ్రావణ్ కుమార్ శుక్రవారం విస్తృతంగా ఇంటింటి పర్యటన నిర్వహించారు. ఈ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు మట్టం శ్యామ్ సుందర్ ఆధ్వర్యంలో జరిగింది.

ఈ సందర్భంగా కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ, అభివృద్ధి పథకం అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పారదర్శకంగా, ఎలాంటి వివక్ష లేకుండా, సమయానికి అందేలా చూడటం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను కార్యాలయాల్లో కూర్చొని తెలుసుకోవడం కంటే నేరుగా గ్రామాల్లోకి వెళ్లి ప్రతి ఇంటిని సందర్శించి ప్రజలతో మాట్లాడడం ద్వారానే వాస్తవ పరిస్థితులు తెలుసుకునే అవకాశం ఉంటుందని అన్నారు.

కొత్తవలస గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లిన ఆయన కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించి ప్రభుత్వం అందిస్తున్న పింఛన్లు, రేషన్, తాగునీటి సరఫరా, గృహ నిర్మాణ పథకాలు, విద్య, వైద్య సేవలు, ఉపాధి హామీ పనులు, రైతు సంక్షేమ కార్యక్రమాలు, ఇతర ప్రభుత్వ సేవలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని ఒక్కొక్కరిని అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తెలిపిన సమస్యలను శ్రద్ధగా విని, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఇంటింటి పర్యటనలో భాగంగా జనసేన పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు చిట్టం మురళి నివాసానికి కూడా కిడారి శ్రావణ్ కుమార్ వెళ్లారు. అక్కడ మురళి కనిపించకపోవడంతో స్థానిక నాయకులను ఆరా తీయగా, “మురళి గారు ఇప్పుడే విజయవాడ నుంచి వచ్చారు సార్... ప్రయాణం వల్ల అలసిపోయి ఉండటంతో కార్యక్రమానికి రాలేకపోయారు” అని వివరించారు. దీనిపై స్పందించిన కిడారి శ్రావణ్ కుమార్, “ఆయన అలసిపోయి ఉంటే మనం అలసిపోలేదు కదా... మనమే ఆయన ఇంటికి వెళ్దాం” అని చెప్పి స్వయంగా చిట్టం మురళి నివాసానికి చేరుకున్నారు. అక్కడ మురళి, ఆయన సతీమణిని ఆప్యాయంగా పలకరించి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా, గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ఏమిటి అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల ఇళ్లకు వెళ్లి వారి యోగక్షేమాలు తెలుసుకోవడం కూటమి ప్రభుత్వ ప్రజానుకూల పాలనకు నిదర్శనమని అక్కడి గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.

అనంతరం ఎగువశోభ పంచాయతీ పరిధిలోని హేక్టగుడ గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు అక్కడికి వెళ్లిన కిడారి శ్రావణ్ కుమార్, ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న వంతెన నిర్మాణ అవసరాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. వర్షాకాలంలో వాగు ఉధృతంగా ప్రవహించడం వల్ల గ్రామానికి రాకపోకలు పూర్తిగా నిలిచిపోతున్నాయని, విద్యార్థులు పాఠశాలలకు వెళ్లడం, గర్భిణీలు, వృద్ధులు, రోగులను ఆసుపత్రులకు తరలించడం తీవ్ర ఇబ్బందిగా మారుతోందని గ్రామస్తులు వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో కూడా ప్రాణాలను పణంగా పెట్టి వాగు దాటాల్సి వస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

గ్రామ ప్రజల సమస్యను అత్యంత ప్రాధాన్యతగా తీసుకున్న కిడారి శ్రావణ్ కుమార్ అక్కడికక్కడే ట్రైబల్ వెల్ఫేర్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌తో ఫోన్‌లో మాట్లాడి హేక్టగుడ వంతెన నిర్మాణం అత్యవసరమని వివరించారు. వెంటనే సాంకేతిక బృందాన్ని పంపించి స్థల పరిశీలన నిర్వహించి, పూర్తి అంచనా వ్యయ నివేదిక (ఎస్టిమేషన్) సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించాలని ఆదేశించారు. దీనికి స్పందించిన అధికారి త్వరలోనే ఇంజినీరింగ్ బృందాన్ని పంపించి సర్వే పూర్తి చేసి ఎస్టిమేషన్ సిద్ధం చేస్తామని హామీ ఇచ్చారు.

అధికారితో జరిగిన ఈ సంభాషణను ప్రత్యక్షంగా విన్న గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ, ఎన్నో సంవత్సరాలుగా పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న తమ సమస్యపై ప్రభుత్వం స్పందించడం సంతోషకరమని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తమ గ్రామ సమస్యలను స్వయంగా పరిశీలించి వెంటనే అధికారులతో మాట్లాడడం ఆశాజనక పరిణామమని గ్రామస్తులు పేర్కొన్నారు. హేక్టగుడ గ్రామ ప్రజలు కిడారి శ్రావణ్ కుమార్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రోడ్లు, వంతెనలు, తాగునీరు, విద్య, వైద్యం, విద్యుత్, ఉపాధి వంటి మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వం రాజీ పడదని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వెంటనే స్పందించడం ద్వారానే మంచి పాలన అందించగలమని పేర్కొన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా ప్రతి గ్రామంలో ఇలాంటి ఇంటింటి పర్యటనలు కొనసాగిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, భారతీయ జనతా పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తిమ్మాపురంలో ఘనంగా ‘తల్లిపాల వారోత్సవాలు’.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు 7 ద్వారకాతిరుమల ప్రతినిధి.**



సుస్థిరమైన జీవితానికి తల్లిపాల సంస్కృతిని ప్రోత్సహిద్దామనే ముఖ్య ఉద్దేశంతో, జంగారెడ్డిగూడెం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని ద్వారకాతిరుమల సెక్టార్, తిమ్మాపురం గ్రామం 1వ అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసీడీఎస్ సూపర్‌వైజర్ టి. మేరీ మరియు తిమ్మాపురం సచివాలయ మహిళా పోలీసు ఎం.డి. నసీమా ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు గర్భిణీలు మరియు బాలింతలకు తల్లిపాలు త్రాగవలసిన ప్రాముఖ్యతపై విస్తృతమైన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులు తెలియజేసిన ముఖ్యాంశాలు. శిశువు జన్మించిన మొదటి గంటలోనే ముర్రుపాలు పట్టించడం ఎంత కీలకమో వివరించారు. పుట్టిన మొదటి ఆరు నెలల పాటు శిశువుకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, నీరు లేదా ఇతర పదార్థాలు ఏవీ పట్టకూడదని స్పష్టం చేశారు. ఆరు నెలలు నిండిన తర్వాత నుండి అనువైన బలవర్ధకమైన పూరక ఆహారంతో పాటు కనీసం రెండు సంవత్సరాల వయస్సు వచ్చే వరకు తల్లిపాలు కొనసాగించాలని సూచించారు. తల్లిపాలు బిడ్డకు మొదటి టీకాలా పనిచేసి రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయని, తల్లీబిడ్డల ఆరోగ్యానికి ఇవి ఎంతో అవసరమని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, స్థానిక గర్భిణీ స్త్రీలు మరియు బాలింతలు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**



భారతీయ సంస్కృతికి, సంప్రదాయానికి ప్రతీక అయిన మన చేనేత వైభవాన్ని ప్రపంచానికి చాటుతున్న సందర్భంగా జాతీయ చేనేత దినోత్సవం నాడు కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి చేనేత కార్మికులు, నేత కుటుంబాలకు శుభాకాంక్షలు తెలిపారు. చేనేత అంటే కేవలం వస్త్రం కాదు. అది మన పూర్వీకుల కళ, చెమట, ఆత్మగౌరవం. ఒక చీరలో, ఒక ధోవతిలో వేల కుటుంబాల కలలు అల్లుకుని ఉంటాయి” అని ఎమ్యెలే పేర్కొన్నారు.

ప్రజా ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, వారి జీవనోపాధి బలోపేతానికి, సంప్రదాయ కళల పరిరక్షణకు, ఆధునిక సాంకేతికతతో ఉత్పత్తి పెంచడానికి, కొత్త మార్కెట్లను అందించడానికి అనేక పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు.

“చేనేతను కొనడం అంటే ఒక కళాకారుడి జీవితానికి ఊపిరి పోయడమే. ప్రతి ఒక్కరూ స్వదేశీ చేనేత వస్త్రాలను ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు.

# ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలంటూ నల్ల బ్యాడ్జీలతో నిరసనలు..




**సిపిఎస్ విధానాన్ని రద్దు పరచి ఓపిఎస్ విధానాన్ని పునరుద్ధరించాలి**

**జనసముద్రం జమ్మికుంట (టౌన్)**



**న్యూస్ ప్రతినిధి: 7 ఆగష్టు**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కరించాలంటూ స్థానిక జమ్మికుంట (బాలురు) ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి పెద్ద ఎత్తున శాంతియుత వాతావరణంలో నిరసనలు తెలిపారు.

పెండింగ్ లో ఉన్న డి.ఏ. బకాయిలను వెంటనే విడుదల చేయాలని, పి.ఆర్.సి ని తక్షణమే ప్రకటించాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు పరచి ఒపిఎస్ పెన్షన్ ను పునరుద్ధరించాలని ఉపాధ్యాయులు “డిమాండ్” చేశారు. అదేవిధంగా ఢిల్లీ నుంచి తక్షణమే ఏకీకృత సర్వీసు రూల్స్ తెప్పించే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని, నెలవారీ పదోన్నతుల జీవోను కార్యాచరణ రూపంలో పెట్టాలని కోరారు.

# భారతీయ సంస్కృతికి ప్రతీక చేనేత

- సింథటిక్ వద్దు.. చేనేత ముద్దు..
- మంత్రి పొన్నం ప్రభాకర్

**జనసముద్రం న్యూస్ కోహెడ ఆగస్టు 7: (కోహెడ ప్రసాదరావు)**




మన దేశ సంస్కృతి సంప్రదాయాలకు ప్రత్యేకగా చేనేత రంగం నిలిచే విధంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని బీసీ సంక్షేమ శాఖ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మార్కండేయ దేవాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. తొలత ఆలయంలో పూజాదికాలు నిర్వహించి, అనంతరం చేనేత దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. చేనేత కార్మికులు మంచి నైపుణ్యముతో నేర్పుతో కూడిన వస్త్ర తయారిలో తర్ఫీదు పొంది ఉన్నారని ఆయన అభినందించారు. చేనేత ఉత్పత్తులను ప్రోత్సహించాలని సభలో ఆయన ప్రతిజ్ఞ చేయించారు. దేవాదాయ శాఖ పరిధిలోని దేవాలయాల వినియోగాన్ని పూర్తిగా నిరోధిస్తామని తెలిపారు. ఎండ్లంతోపాటు పవర్ లో క్లస్టర్లను ఏర్పాటు చేసి పద్మశాలి కుటుంబాలకు ఉపాధి అవకాశాలు పెంచతామని ఆయన హామీ ఇచ్చారు. ఇటీవల మరణించిన చేనేత కార్మికుడు అల్వాల రాములు కుటుంబానికి ప్రభుత్వం తరఫున ఆర్థిక సహాయంగా 5 లక్షల రూపాయల పరిహారం చక్కెర అందజేశారు. అలాగే పలువురు సీనియర్ చేనేత కార్మికులను సన్మానించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామ్మూర్తి, మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మి మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ లింగమూర్తి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటరమణ ,కౌన్సిలర్లు చేనేత సహకార సంఘ నాయకులు కళాశాల సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# అన్నమయ్య , కడప జిల్లా ల యండిపిఎస్ నూతన కమిటీల నియామకం

- అన్నమయ్య జిల్లా అధ్యక్షులుగా పెద్దపల్లి అశోక్ కుమార్, కడప జిల్లా అధ్యక్షులుగా సుండుపల్లి ఓబులేష్ నియామకం.

**రాయచోటి జనసముద్రం న్యూస్ ఆగస్టు 07**



అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని యండిపిఎస్ రాయలసీమ కార్యాలయంలో యండిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పెద్దపల్లి శేఖర్ ఆదేశాల మేరకు రాష్ట్ర అధికార ప్రతినిధి సివి రమణ ఆధ్వర్యంలోని రాష్ట్ర కమిటీ అన్నమయ్య, కడప జిల్లాల నూతన కమిటీలో అన్నమయ్య జిల్లా అధ్యక్షులుగా పెద్దపల్లి అశోక్ కుమార్,కడప జిల్లా అధ్యక్షులు సుండుపల్లి ఓబులేష్ ను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా యండిపిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సివి. రమణ నూతన కమిటీ సభ్యులను మాదిగ దళ పోరాట సమితి(యండిపిఎస్)లోకి ఆహ్వానించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాదిగ దళ పోరాట సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి సివి రమణ మాట్లాడుతూ యండిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పెద్దపల్లి శేఖర్ గారి ఆదేశాల అనుసారం మాదిగ దళ పోరాట సమితి సిద్ధాంతాలకు అనుగుణంగా మాదిగల అభివృద్దే ప్రధాన లక్ష్యంగా మాదిగ జాతి అభ్యున్నతి కోసం పాటుపడుతూ మాదిగ జాతి బిడ్డలకు జిల్లా వ్యాప్తంగా ఎక్కడ ఏ సమస్య వచ్చినా మీరు ముందుండి మన జాతి బిడ్డల సమస్యల పరిష్కారం దిశగా పనిచేస్తూ వారి వెన్నంటే ఉండాలని మనమందరం కలిసికట్టుగా మన జాతి బిడ్డల సమస్యలపై న్యాయం జరిగే పోరాడాలని అదేవిధంగా మీరు అనునిత్యం మన మాదిగ గ్రామాలలో పర్యటిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ ఆ సమస్యలను పరిష్కరిస్తూ మన జాతి బిడ్డలలో చైతన్యం నింపుతూ వారికి యండిపిఎస్ పై అవగాహన కల్పిస్తూ మాదిగ దళ పోరాట సమితి (యండిపిఎస్)ను బలోపేతం చేయడం కోసం కృషి చేయాలని నూతన కమిటీ సభ్యులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా కమిటీ.లి జిల్లా అధ్యక్షులు పెద్దపల్లి అశోక్ కుమార్, జిల్లా ఇన్చార్జి వేణుగోపాల్,జిల్లా ఉపాధ్యక్షులు ఎస్వీ రమణ, జిల్లా గౌరవ అధ్యక్షులు పెద్దన్న, జిల్లా అధికార ప్రతినిధి పుష్పరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుమల, జిల్లా కార్యదర్శి సుబ్రహ్మణ్యం,జిల్లా ప్రచార కార్యదర్శి తేజ సాయి, జిల్లా కోఆర్డినేటర్ అమృతపురి అశోక్,జిల్లా సలహాదారులు నాగయ్య,జిల్లా అబ్జర్వర్ వీరాంజనేయులు, మరియు కడప జిల్లా కమిటీలి జిల్లా అధ్యక్షులు సుండుపల్లి ఓబులేష్,జిల్లా ఇన్చార్జ్ మంద నాగార్జున,జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్, జిల్లా గౌరవ అధ్యక్షులు మధుసూదన్ రావు,జిల్లా అధికార ప్రతినిధి రఘు, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగార్జున,జిల్లా కార్యదర్శి నాగరాజు,జిల్లా ప్రచార కార్యదర్శి మూర్తి, జిల్లా కోఆర్డినేటర్ ఆంజనేయులు, జిల్లా సలహాదారుల ఓబులేసు ,నాగభూషణం, వెంకటేశ్వర్లు,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఈరోజు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు



**జనసముద్రం న్యూస్ అమడగూరు 07/08/2026**

శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ ఆఫీస్ ఎదురుగా ఆరోగ్యశ్రీ పథకం సాధన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం ముఖ్య అతిథి రాష్ట్ర ఎంఎస్ఎఫ్ అధ్యక్షుడు అయినటువంటి బెనర్జీ అన్న గారు సత్యసాయి జిల్లా ఇన్చార్జిగా రావడం జరిగింది బాయికాట్ బెనర్జీ గారి ఆధ్వర్యంలో జరిగింది ఈ సందర్భంగా ఎంఆర్పి సీనియర్ నాయకులు మాట్లాడుతూ గుండె జబ్బులతో బాధపడుతున్న చిన్నారుల కోసం 2004లో పద్మశ్రీ మందకృష్ణ గారి నాయకత్వంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వేదిక పోరాటం చేయడం ద్వారా ఈరోజు రెండు తెలుగు రాష్ట్రాలలో దేశంలో ఎక్కడ లేని విధంగా నిరుపేదలకు కార్పొరేట్ హాస్పిటల్ వైద్యము ఉచితంగా అందే విధంగా ఆరోగ్య శ్రీ పథకం రావడానికి కారణం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు పోరాట ఫలితం అని తెలియజేయడం జరిగింది ఇవే కాకుండా ఈ సమాజంలో మనవి కోణంలో ఎన్నో పోరాటాలకు అధ్యుడు ఆరోధ్యుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు వికలాంగులు వృద్ధులు వితంతువుల పెన్షన్ పెంపు కోసం కూడా పోరాటం చేసిన ఘనత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మాదిగ దండోరా ఉద్యమాన్ని అందిన నాయకులు తెలియజేయడం జరిగింది ఇక ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలక ఆంజనేయులు మాజీ జిల్లా అధ్యక్షుడు 2 నాగభూషణం జిల్లా కో ఇన్చార్జి ఫోటో సాయి అన్న రామయ్య అన్న సీనియర్ నాయకత్వం బండ్లపల్లి అన్న జిల్లా కో ఇన్చార్జి జిల్లా కో ఇన్చార్జ్ అది కో ఇన్చార్జి సోషల్ మీడియా డి శేఖర్ ఎమ్మార్పీస్ పెద్దన్న పెను కొండ మరియు నారా నాగేపల్లి రాజు ధర్మవరం శివయ్య ధర్మవరం తిప్పన్న తదితరే సీనియర్ నాయకులు పాల్గొనడం జరిగింది

# ప్రజా వ్యతిరేక బిజెపి పాలన నశించాలి

- సెప్టెంబర్ 1న చలో ఢిల్లీ కార్యక్రమం
- సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు కె.వి కృష్ణ గౌడ్
- వెలుగొండ పూర్తి చేయాలి
- ఆర్‌ఆర్ ప్యాకేజీ విడుదల చేయాలి

**జనసముద్రం న్యూస్ ఆగస్టు8.**

పుల్లలచెరువు . కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మార్పు కావాలి అనే నిదానంతో సెప్టెంబర్ ఒకటో తారీకున చలో ఢిల్లీ కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పార్టీ మండల కార్యదర్శి జి వి గురునాథం ఆధ్వర్యంలో శుక్రవారం జీపు యాత్రను చేపట్టారు. ఆగస్టు 13వ తేదీ యర్రగొండపాలెంలో జరుగు బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. పుల్లలచెరువు మండలంలో శుక్రవారం నాడు సిపిఐ ఆధ్వర్యంలో జీపు యాత్ర కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కెవి కృష్ణగౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద జీపుయాత్రలో



భాగంగా మార్పు కోసం సిపిఐ నిరంతర పోరాటం చేస్తుందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు, వ్యవసాయ కార్మిక, విద్యార్థి, మహిళా ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ చేపట్టబోయే పోరాటానికి ప్రజల మద్దతు అవసరమని జిల్లా వ్యాప్తంగా చేపట్టబోయే ప్రచార పాదయాత్రను జయప్రదం చేయాలని కోరారు. గడచిన 30 సంవత్సరాలుగా పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు జూలై 1 నాటికి అందిస్తామని ప్రజలకు ఇచ్చిన హామీ నెరవేరలేదని ప్రాజెక్టు నిర్వాసితులకు ఇవ్వాల్సిన ఆర్ ఆర్ ప్యాకేజీని పరిష్కరించాలన్నారు. 2025 డిసెంబర్ నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు ఆర్‌ఆర్ ప్యాకేజీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. రూ. 5000 కోట్లు కేటాయిస్తే ప్రజలకు తాగునీరు వెలుగొండ ద్వారా అందుతుందని ప్రభుత్వం ఈ ప్రస్తావన చేయడం లేదని ఆయన అన్నారు. దేశంలో ఏర్పడిన ఎల్ నినో ప్రభావం వలన వర్షాలు పడక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంటల సాగు లేక అటు రైతులు వ్యవసాయ కూలీలు పనులు లేక తీవ్రమైన కరువు పరిస్థితులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొందని మార్కాపురం జిల్లాలోని 21 మండలాల్లో కరువు చాయలు నెలకొన్నాయని అన్నారు. అనంతరం జిల్లా కార్యవర్గ సభ్యులు డి శ్రీనివాస్ మాట్లాడుతూ మార్కాపురం జిల్లాను తీవ్ర కరువు జిల్లాగా ప్రకటించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లాలో పంటలు పండక, పంటలు పండించిన రైతులకు గిట్టుబాటు ధరలు లభించక, పారిశ్రామిక అభివృద్ధి లేక యువతకు ఉపాధి అవకాశాలు లేక వలసలు వెళ్తున్నారని దశాబ్దాలుగా మార్కాపురం జిల్లా ఏర్పడే నాటికి కూడా కొనసాగుతుందన్నారు. మార్కాపురం జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం రూ. 10 వేల కోట్ల రూపాయలను కేటాయించాలని, అన్ని రంగాల్లోనూ అభివృద్ధికై ఈ నిధులను కేటాయించాలని ఆయన కోరారు. ఇటీవల దేశంలో వివిధ రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పార్టీలకు ప్రజలు గట్టి బుద్ధి చెప్పారని ప్రజల్లో మార్పు రావాలనే ఆకాంక్షతో సెప్టెంబర్ 1న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మన్నే సాంబశివరావు, గుంటూరు శ్రీనివాసాచారి, మంత్రునాయక్, పారిశుద్ధ్య కార్మికులు, సిపిఐ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేతన్నలకు అండగా కూటమి ప్రభుత్వం..

- రెవెన్యూ సదస్సుల ద్వారా శాశ్వత భూ సమస్యల పరిష్కారం..
- టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఆగస్టు 7:**

నేతన్నలకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తోందని,వారి కుటుంబాలలో వెలుగులు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేనేతల చైతన్య నేస్తం ద్వారా ప్రతి చేనేత కార్మికుడికి రూ 25 వేలు ఆర్థిక సాయం అందజేస్తుందని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు.

శుక్రవారం మాధవరం లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ ఉన్నత స్థాయి చేనేత వృత్తి పారిశ్రామికీకరణ కారణంగా దెబ్బతిన్న చేనేత వృత్తిదారులకు కూటమి ప్రభుత్వం 200 నుండి 500 యూనిట్ల



వరకు ఉచిత విద్యుత్తును అందించడంతోపాటు చేనేతల చైతన్య నేస్తం ద్వారా ఆర్థికంగా అండగా నిలబడుతోందని పేర్కొన్నారు.

అలాగే ఎప్పటినుండో పేరుకుపోయిన భూ వివాదాల సమస్యను పరిష్కరించేందుకు జిల్లాస్థాయి రెవిన్యూ అధికార యంత్రాంగంతో కలిసి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహించి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తోందని తెలిపారు.

ఇప్పటికే రాజంపేట మరియు సుండుపల్లి లో ఈ సదస్సులు నిర్వహించి ప్రజల భూ సమస్యలు పరిష్కరించడం జరిగిందని అన్నారు.నేడు మాధవరం లోను,రానున్న శుక్రవారం రాజంపేటలోనూ ఈ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని,ఇప్పటికే జరిగిన సదస్సులలో అవకాశం కోల్పోయిన ప్రజలు శుక్రవారం




రాజంపేటలో జరిగే సదస్సును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పి.జి.ఆర్.ఎస్ ద్వారా మూడు నెలల్లో పరిష్కారమయ్యే సమస్యలు రెవెన్యూ సదస్సులో ఒక నెలలోనే పరిష్కారం అయ్యేందుకు అధికార యంత్రాంగం కృషి చేస్తుందని,ప్రజలు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మరోసారి పునరుద్ఘాటించారు.

ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు , జనసేన పార్లమెంట్ నాయకులు యాల్లటూరు శ్రీనివాసరాజు ,అతికారి కృష్ణ , ఒంటిమిట్ట జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి, సిద్ధవటం మండల అధ్యక్షులు రాజశేఖర్ యాదవ్, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆదివాసీల దినోత్సవ కరపత్రాల ఆవిష్కరణ చేసిన బి.గోవిందు నాయక్

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నరసరావుపేట, ఆగష్టు 7;**

ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదీన యడ్లపాడు మండలంలోని గల బోయపాలెంలోని ఉన్నవ గ్రామ గిరిజన కమ్యూనిటీ హాల్ నందు నిర్వహించడం జరుగుతుంది. దీనికి సంబంధించిన కరపత్ర ఆవిష్కరణ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి గోవిందు నాయక్ శుక్రవారం తన ఛాంబర్ లో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గిరిజన సంఘ నాయకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి గిరిజన ప్రజలకు మౌలిక సదుపాయాలు



కల్పించాలని, అడవి భూములను సాగు చేసుకుంటున్నా వారికి పట్టాలు మంజూరు అయ్యేవిధంగా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అధికారికంగా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ఆదివాసుల దినోత్సవం సందర్భంగా ప్రజల సమస్యలు వినేవేసులుబాటు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి .శ్రీను నాయక్, గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వీ.కోట నాయక్, విద్యార్థి సేవ రాష్ట్ర అధ్యక్షులు కేతావతు పాండు నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షులు వి. రవి నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు మెగావతు శ్రీను నాయక్, ఏకలవ్య సంక్షేమ సంఘం నాయకులు మేడ పోతురాజు, డి బి ఆర్ సి నరసరావుపేట ఏరియా కోఆర్డినేటర్ తోకల సాంబయ్య నకరికల్లు ఏరియా కోఆర్డినేటర్ జి.కోటి రత్నం, ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ సొసైటీ వినుకొండ ఎం.సురేష్ తో పాటు పలువురు గిరిజన నాయకులు పాల్గొన్నారు.

## వేరుకుళ్లు (రూట్ రోట్) వ్యాధి నివారణ, యాజమాన్య పద్ధతులు

**రామాపురం జనసముద్రం న్యూస్ ఆగస్టు 7**

వ్యాధి సోకిన మల్బరీ మొక్కలను వెంటనే పీకి తోట నుండి తొలగించి నాశనం చేయాలి, తద్వారా వ్యాధి ఇతర మొక్కలకు వ్యాపించకుండా ఉంటుంది.వ్యాధి సోకిన మొక్క ఉన్న గోతిలో మరియు చుట్టుపక్కల నేలను సాఫ్ ఏ 2 గ్రాములు/లీటరు నీటిలో కలిపి డ్రెంచింగ్ చేయాలి.వ్యాధి సోకిన మొక్క గోతికి 10 లీటర్ల ద్రావణం పోయాలి.చుట్టుపక్కల ఉన్న ప్రతి ఆరోగ్యకరమైన మొక్కకు 5 లీటర్ల చొప్పున ఇదే ద్రావణాన్ని డ్రెంచింగ్ చేయాలి, తద్వారా వ్యాధి మరింత వ్యాపించకుండా నివారించవచ్చు. నేలలో నీరు నిల్వ ఉండకుండా మంచి డ్రైనేజీ ఏర్పాటు చేయాలి.పొలాన్ని కలుపు మొక్కలు లేకుండా పరిశుభ్రంగా ఉంచాలి మరియు నీటి పారుదల సక్రమంగా నిర్వహించాలి.వ్యాధి



తీవ్రతను బట్టి 10--15 రోజుల తర్వాత అవసరమైతే మరోసారి డ్రెంచింగ్ చేయడం మంచిది.ఈ సందర్భంగా శాస్త్రవేత్త రైతులకు టుక్రా నివారణకు శాస్త్రీయ యాజమాన్య పద్ధతులు, మల్బరీలో సమగ్ర పోషక నిర్వహణ (ఇంటిగ్రేటెడ్ న్యూట్రియెంట్ మేనేజ్మెంట్)నాణ్యమైన ఆకుల దిగుబడి కోసం పోషణ్ ను సిఫార్సు చేసిన మోతాదులో పిచికారీ



చేసే విధానం, అలాగే సిఫార్సు చేసిన మొక్కల మధ్య దూరం (స్పెసింగ్) పాటించడం యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. అనంతరం శ్రీమతి ఎం. రాధ జిల్లా పట్టు పరిశ్రమ అధికారి, మల్బరీ సాగు మరియు పట్టుపురుగుల పెంపక గృహాల నిర్మాణానికి ప్రభుత్వం అందిస్తున్న వివిధ సబ్సిడీ పథకాల గురించి రైతులకు వివరించారు.

# మట్టిఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేత

**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఆగష్టు 7;**

ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు 8వ వార్డ్ లో నివాసం ఉంటున్నటువంటి బొడ్డుపల్లి నాగరాజు మరణించడంతో మట్టి ఖర్చులు నిమిత్తం 5000 రూపాయలను



అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మద్దిగపు శ్రీనివాసరెడ్డి (బుల్లి రెడ్డి ), మద్దిగపు రాజశేఖర్ రెడ్డి, భాగం హనుమంతరావు, రెంటాల పుల్లారావు, కంచర్ల మల్లిఖార్జునరావు, నందిపల్లి వెంకటేష్ పాల్గొన్నారు.

# విద్యార్థులచే బోనాల పండుగ

**--అలరించిన వినూత్న కార్యక్రమం**

**జనసముద్రం ని కోహెడ ఆగస్టు 7 :(కోహెడ ప్రసాదరావు)**

సిద్దిపేట జిల్లా కోహెడ మండలం తీగలకుంటపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణంలో బోనాల పండుగ సంబరాలు శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఆషాఢ మాసంలో బోనాల పండుగ జరుపుకోవడం తెలంగాణ సంప్రదాయమని ఈ కోవలో భాగంగా విద్యార్థులకు ఈ పండుగ ప్రాధాన్యంపై అవగాహన కల్పించేందుకు గాను విద్యార్థులచే వివిధ వేషధారణలతో బోనాల అలంకరించి ఉత్సవంలో జరుపుకున్నారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా పండుగలు నిర్వహించుకోవడం అనాదిగా వస్తున్న ఆచార వ్యవహారాల్లో భాగంగా ఉందని ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మ్యాకల స్వర్ణలత అన్నారు. విద్యతోపాటుగా మన సంస్కృతి సంప్రదాయాలకు పత్రిక అయిన పండుగల విషయం



కూడా తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని ఇందుకు ఉపాధ్యాయులు సహకరించడం పట్ల ఆమె అభినందించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ మ్యాకల స్వర్ణలత సురేందర్ రెడ్డి తో పాటు ఈ కార్యక్రమంలో పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కే.శారద మాట్లాడుతూ విద్యార్థులు సంస్కృతి సంప్రదాయాలను కాపాడాలని తెలియజేయడం జరిగింది.

# మల్కాజిగిరిలో ఆరోగ్యశ్రీ సాధన దినోత్సవం

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ ఆగస్టు 07**

ఆరోగ్యశ్రీ పథకం అమలుకు ఎమ్మార్పీఎస్ ఉద్యమమే స్ఫూర్తి మల్కాజిగిరిలో ఘనంగా ఆరోగ్యశ్రీ సాధన దినోత్సవ పేద ప్రజలకు మెరుగైన ఉచిత వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో అమలులోకి వచ్చిన ఆరోగ్యశ్రీ పథకం వెనుక ఎమ్మార్పీఎస్ ఉద్యమాలే ప్రధాన స్ఫూర్తిగా నిలిచాయని ఎమ్మార్పీఎస్ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం మల్కాజిగిరి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆరోగ్యశ్రీ సాధన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా ఎమ్మార్పీఎస్ ఇన్చార్జి తిప్పారపు లక్ష్మణ్ మాదిగ మాట్లాడుతూ, పేద కుటుంబాలకు కార్పొరేట్ స్థాయిలో ఉచిత వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఎమ్మార్పీఎస్ అధినేత, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో సాగిన ఉద్యమాల ఫలితంగానే ఆరోగ్యశ్రీ పథకం రూపుదిద్దుకుందని తెలిపారు. ముఖ్యంగా గుండె జబ్బులతో బాధపడుతున్న చిన్నారులకు ఉచిత వైద్యం అందించాలని చేపట్టిన ఉద్యమం ఈ పథకానికి బలమైన పునాదిగా నిలిచిందన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు రామచంద్రన్ మాదిగ, మేడ్చల్ జిల్లా మాజీ అధ్యక్షుడు ప్రణయ్ కుమార్ మాదిగ మాట్లాడుతూ, ఆరోగ్యశ్రీ పథకం ఆవిర్భావంలో ఎమ్మార్పీఎస్ పాత్రను అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా గుర్తించి ప్రశంసించారని గుర్తు చేశారు. ఎమ్మార్పీఎస్ ప్రారంభించిన ఈ ప్రజా ఉద్యమ ఫలితమే నేడు దేశవ్యాప్తంగా అమలవుతున్న ఆయుష్మాన్ భారత్ వంటి ఆరోగ్య భద్రతా పథకాలకు దిక్సూచిగా మారిందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాసంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి



**లక్కిరెడ్డిపల్లి జన సముద్రం ఆగస్టు 7**

తెలుగుదేశం పార్టీ రెండేళ్ల పాలనలో అభివృద్ధి మరియు సంక్షేమంపై అతి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని మండిపల్లె లక్ష్మీ ప్రసాద్ రెడ్డి నిర్వహించారు

శుక్రవారం దిన్నెపాడు గ్రామం బూతు నెంబర్ 12,13 లలో ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంచుతూ తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాల వివరిస్తూ ప్రతి ఇంటికి వెళ్లి యోగక్షేమాలు కనుక్కొని సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని



ఆరా తీశారు

ఆయన మాట్లాడుతూ అనేక రకాలైనటువంటి సంక్షేమ పథకాలను తీసుకువచ్చిందని వాటిని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు యనమల మదన్ మోహన్ క్లస్టర్ కన్వీనర్ శంఖారపు జయరాం లక్కిరెడ్డిపల్లి సింగిల్ విండో అధ్యక్షుడు లక్ష్మీనరసింహారాజు చెరువు చైర్మన్ మోహన్ రెడ్డి , ధర్మరాజు,మాజీ సర్పంచ్ రవిరాజు సురేంద్ర రాజు,గ్రామ అధ్యక్షుడు ఓబులేసు, సంజీవరాజు, అచ్చి రాజు,సుబ్బరాజు, రహీం, రమణ,పీరయ్య, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారులి

## అశ్వారావుపేట మండలంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే జారె

**జనసముద్రంన్యూస్ అశ్వారావుపేట**

మండల కేంద్రంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ విస్తృతంగా పర్యటిస్తూ పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ ఇంటర్ కాలేజీలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో విద్యార్థులు, నిరుద్యోగ యువత పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టడీ సర్కిల్‌ను ఘనంగా ప్రారంభించారు. ఆ తర్వాత మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ బాలికల హాస్టల్ సందర్శించి విద్యార్థినులతో కలిసి బోనాల వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. నియోజకవర్గంలో విద్యారంగ బలోపేతానికి, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ



సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు , మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, అధ్యాపకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

# రైతులు ముందస్తు జాగ్రత్తలు పాటించాలి

**ఎల్ నినో ప్రభావం నివారణ కార్యాచరణ ప్రణాళికపై జరిగిన సదస్సులో ఎమ్మెల్యే అంజిబాబు**

**భీమవరం ఆగష్టు 07 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**



పంట సాగులో వ్యవసాయ వాతావరణ శాఖ సూచనలను రైతులు పాటించాలని, సలహాల కోసం 155 251 టోల్ ఫ్రీ నెంబర్ కు సంప్రదించవచ్చునని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం మండలం తుందుర్రు గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎల్నినో ప్రభావాన్ని అధిగమించడానికి కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్వహించి కరపత్రాన్ని ఆవిష్కరించారు. రైతులందరూ రైతు రిజిస్ట్రీ చేసుకోవాలని, సమిష్టిగా ముందడుగు వేద్దామని, వర్షభవాన్ని ఎదుర్కొందామని అన్నారు. కార్యక్రమంలో గ్రామస్థులు, గ్రామ పెద్దలు, అధికారులు, రైతులు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమం కోసం ప్రత్యేక ప్రార్థనలు.




**కుందుర్పి, ఆగస్టు 7 (జనసముద్రం న్యూస్):**
కుందుర్పి మండలం అపిలేపల్లి గ్రామంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని ముస్లిం సోదరులు చెరువులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. గ్రామ ప్రజల శ్రేయస్సు, రైతుల సంక్షేమం కోసం నిర్వహించిన ఈ ప్రార్థనల్లో పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మత పెద్దలు బండి దీనాసాబ్, ముతవల్లి అతావుల్లా, దాదా పీర్, హాజీ అబ్దుల్లా, షఫీ సాబ్, వన్నూరు సాబ్, మందలపల్లి దాదా పీర్, పక్రుద్దీన్ చెట్టూర్ అల్తాఫ్ తదితరులు పాల్గొని అల్లాహ్‌ను ప్రార్థించారు. సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని, గ్రామానికి సుభిక్షం చేకూరాలని వారు కోరుకున్నారు.
వర్షాభావంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతుల కష్టాలు తొలగాలని, అల్లాహ్ కరుణతో మంచి వర్షాలు కురవాలని మత పెద్దలు ఆకాంక్షించారు. గ్రామ ప్రజలు ఐక్యతతో ప్రార్థనలు నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో గ్రామంలోని ముస్లిం సోదరులు, యువకులు, పెద్దలు పాల్గొన్నారు. ప్రార్థనల అనంతరం గ్రామ శాంతి, సౌభాగ్యం, ప్రజల ఆరోగ్యం కోసం కూడా ప్రత్యేక దువాలు చేశారు.

# రైతన్న నీకోసం కార్యక్రమంతో పంటలపై క్షేత్రస్థాయి సమీక్ష

**అర్ధవీడు ఆగస్టు 7 (జన సముద్రం న్యూస్)**
అర్ధవీడు మండలం చిమలేటిపల్లి గ్రామంలో శుక్రవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 'రైతన్న నీకోసం' కార్యక్రమం నిర్వహించారు.
కార్యక్రమానికి ఇన్‌చార్జి జిల్లా వ్యవసాయ అధికారి బాలాజీ నాయక్, ఏపీసీఎన్ఎఫ్ డీపీఎం సుదర్శన్ రాజు, ఇన్‌చార్జి జిల్లా ఉద్యాన అధికారి జేనమ్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా బాలాజీ నాయక్ మాట్లాడుతూ, ఆర్ఎస్‌కే కమిటీల ద్వారా పంటల ప్రస్తుత పరిస్థితి, నీటి కొరత, చీడపీడల ఉధృతి, సాగు చేయని భూముల వివరాలను క్షేత్రస్థాయిలో అంచనా వేసి రైతులకు అవసరమైన సూచనలు అందజేస్తామని తెలిపారు. బీడు భూముల్లో స్వల్పకాలిక



ప్రత్యామ్నాయ పంటలు, కరవును తట్టుకునే ఆరుతడి పంటల సాగును ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. కార్యక్రమ పురోగతిని (ఎపిఎఐఎంస్) 2.0 ద్వారా పర్యవేక్షిస్తూ, ఫార్మర్ యాప్ ద్వారా రైతులకు సాంకేతిక సలహాలు అందిస్తున్నట్లు వివరించారు.
కార్యక్రమంలో భాగంగా విత్తన బంతుల (సీడ్



బాల్స్) తయారీ, వాటి వినియోగంపై రైతులకు ప్రత్యక్ష ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సజ్జా మనోహర్, ఉద్యాన శాఖ అధికారి శ్రీకాంత్, వీఏఏ ప్రసంగి, సునీతతో పాటు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డకు శ్రేష్టం




**జన సముద్రం న్యూస్ ఆగస్టు 8.**
పుల్లలచెరువు తల్లిపాలు బిడ్డకు శ్రేష్టమని అంగన్వాడి సూపర్వైజర్ కెవి సుబ్బమ్మ అన్నారు మండల కేంద్రమైన పుల్లల చెరువులోని మెయిన్ సెంటర్ యందు తల్లిపాల వారోత్సవాల ముగింపు కార్యక్రమమును సెక్టార్ సూపర్వైజర్ కెవి సుబ్బమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శిశువు జన్మించిన గంటలోపే తల్లి పాలు పట్టించడం ఎంతో అవసరమని, పుట్టిన ఆరు నెలలు ఎలాంటి నీరు, ఆహారం ఇవ్వకుండా పూర్తిగా తల్లిపాలు అందించాలని ఆమె తెలిపారు.
తల్లిపాలు బిడ్డకు సంపూర్ణ పోషకాహారం తోపాటు, రోగ నిరోధక శక్తి అందించే అమృతం అని ఆమె తెలిపారు. తల్లి పాలు తాగే పిల్లలకు రోగ నిరోధక శక్తి పెరిగి ఆస్తమా, మధుమేహం, పోషకాహార లోపం లాంటి సమస్యలు వచ్చే అవకాశాలు తగ్గుతాయని తెలిపారు. పుట్టిన బిడ్డకు తప్పనిసరిగా తల్లిపాలు అందించాలన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్స్ కెవి సుబ్బమ్మ, దేవి బాయ్, అంగన్వాడి కార్యకర్తలు బేబీ రాణి, నాగ కుమారి, లక్ష్మీదేవి, పద్మాబాయి, హెప్సివా, సుజాత, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు

# చేనేత కార్మికుల సంక్షేమమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్సీ బీద రవిచంద్ర

## జిల్లాలోని 4,793 మంది చేనేత కార్మికులకు నేతన్న సేవలో" పథకం కింద ఒక్కొక్కరికి రూ.25 వేల ఆర్థిక సాయం

**నెల్లూరు, ఆగస్టు 7: జనసముద్రంలో జిల్లా ఇన్చార్జ్.**
చేనేత కార్మికుల సంక్షేమం, అభివృద్ధికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని శాసన మండలి సభ్యులుర బీద రవిచంద్ర అన్నారు. 12వజాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం నెల్లూరు కలెక్టరేట్లోని తిక్కన భవన్‌లో నిర్వహించిన "నేతన్న సేవలో" కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు బీద రవిచంద్ర, నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.
బాపట్లలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కార్యక్రమంలో గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లాలోని 4,793 మంది చేనేత కార్మికుల బ్యాంకు ఖాతాల్లో "నేతన్న సేవలో" పథకం కింద ఒక్కొక్కరికి రూ.25 వేల చొప్పున జమ చేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బీద రవిచంద్ర మాట్లాడుతూ, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2017 ఆగస్టు 7న చెన్నైలో జరిగిన జాతీయ చేనేత సభలో ఆగస్టు 7వ తేదీని జాతీయ చేనేత దినోత్సవంగా ప్రకటించారని, అప్పటి నుంచి రాష్ట్రంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. చేనేత కార్మికులతో తమ ప్రభుత్వానికి విడదీయరాని అనుబంధం ఉందని, వారి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.
నారా లోకేష్ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన




పాదయాత్రలో చేనేతల సమస్యలను తెలుసుకుని, వారి సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. అందులో భాగంగానే ప్రతి చేనేత కుటుంబానికి ఏడాదికి రూ.25 వేల ఆర్థిక సాయం, ప్రతి నెల ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు చెప్పారు. మంగళగిరిలో ప్రత్యేకంగా చేనేత క్లస్టర్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. చేనేతల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.
నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ సుపరిపాలన అందిస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, పారిశ్రామికాభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని, రూ.20 వేల కోట్ల పెట్టుబడులతో రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పడి లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని చెప్పారు. ప్రతి చేనేత కుటుంబానికి ఏడాదికి రూ.25 వేల ఆర్థిక సహాయం అందించడం వారికి ఎంతో ఊరటనిస్తుందని అన్నారు.
జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, చేనేత కార్మికుల సమస్యల ంపరిష్కారానికి జిల్లా యంత్రాంగం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. జిల్లాలో 4,793 మంది లబ్ధిదారులకు "నేతన్న సేవలో" పథకం ద్వారా ఒక్కొక్కరికి రూ.25 వేల చొప్పున జమ కావడం సంతోషకరమన్నారు. అలాగే జిల్లాలో 3,225 చేనేత కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి చేనేత రంగ అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు.
అనంతరం పలువురు చేనేత కార్మికులను ఘనంగా సత్కరించారు.
ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బూదాటి రాధయ్య, చేనేత కార్పొరేషన్ డైరెక్టర్ రామస్వామి, చేనేత జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు కె. బాలసుబ్రమణ్యం, వరప్రసాద్, జిల్లా నలుమూలల నుంచి విచ్చేసిన చేనేత సంఘాల నాయకులు, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# సంక్షేమంఅభివృద్ధి ప్రతి ఇంటి గడపకు

- ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం
- నరసాపురం ఇంచార్జ్ పొత్తూరి రామరాజు



**నరసాపురం ఆగష్టు 07 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**
నరసాపురం పట్టణంలోని 17వ వార్డులో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో "ఇంటింటికీ తెలుగుదేశం" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటినీ సందర్శించి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా పొత్తూరి రామరాజు మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే తెలుగుదేశం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని, వార్డులో నెలకొన్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి అవసరాలు తెలుసుకోవడమే "ఇంటింటికీ తెలుగుదేశం" కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు. నరసాపురం నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రతి వార్డులో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని రామరాజు పేర్కొన్నారు. ప్రజల నమ్మకమే బలం.. సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ ముందుకు సాగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# కూరగాయల మార్కెట్‌లో వెలసిన కనకదుర్గమ్మ అమ్మవారికి సారె సమర్పణ

## ఆషాడం సారె సమర్పణలో పాల్గొన్న మార్కెట్ కమిటీ కుటుంబ సభ్యులు





**మొగల్తూరు ఆగస్టు 7 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**
పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు కూరగాయల మార్కెట్‌లో వెలసిన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారికి శుక్రవారం మహిళా భక్తులు భక్తిశ్రద్ధలతో ఆషాఢ మాసం చీర మరియు సారె సమర్పించారు. ఆలయ కమిటీ సభ్యులు సంప్రదాయబద్ధంగా అమ్మవారికి పట్టు వస్త్రాలు, పసుపు, కుంకుమ, పండ్లు, పూలతో సారె సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేసి అనంతరం అన్నసంతర్పణ జరిపారు.
ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక వ్యాపారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష




**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఆగస్టు 7:**
తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష అని ఒంటిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ భావన అన్నారు
శుక్రవారంతల్లి పాల వారోత్సవాలు ముగింపు సందర్భంగా ఒంటిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు ఐ సి డి ఎస్ ఒంటిమిట్ట విభాగము సంయుక్తంగా డాక్టర్ భావన,ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ సుగుణ ఆధ్వర్యంలో ఒంటిమిట్ట పురవీధులలో ర్యాలి నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీ లో "తల్లి పాలు ముద్దు డబ్బా పాలు వద్దు",తల్లి పాలు బిడ్డకు అమృతం లాంటివి","తల్లి పాలె బిడ్డకు శ్రీరామ రక్ష" మొదలగు నినాదాలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సూపర్ వైజర్ భాస్కర్ రెడ్డి,సుజాత,ఐ సి డి ఎస్ సిద్ధవటం సూపర్ వైజర్ దీప,భాకరాపేట ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ విద్య,మగ ఆరోగ్య కార్యకర్త వెంకట సుబ్బయ్య, స్త్రీ ఆరోగ్య కార్యకర్త నాగమణి,ఆశా కార్యకర్తలు,అంగన్వాడి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# పొగాకు రైతులతో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ముఖాముఖీ.

## రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం: ఎమ్మెల్యే కాకర్ల సురేష్



**నెల్లూరు, ఆగస్టు 7, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
ఉదయగిరి నియోజకవర్గం నియోజకవర్గం లోని పొగాకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వాటికి పరిష్కార మార్గాలను అన్వేషించే ఉద్దేశంతో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ వింజమూరులోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పొగాకు రైతులతో ముఖాముఖీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.
ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, పొగాకు సాగు వ్యయం గతంతో పోలిస్తే గణనీయంగా పెరిగిపోయిందని, ఎరువులు, విత్తనాలు, కూలీల ఖర్చులు, పురుగుమందుల ధరలు అధికమవడంతో సాగు భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే మార్కెట్‌లో పొగాకుకు గిట్టుబాటు ధరలు లభించకపోవడంతో తీవ్ర ఆర్థిక నష్టాలు చవిచూడాల్సి వస్తోందని తెలిపారు.
పెట్టుబడులు తిరిగి రాక అప్పుల పాలవుతున్నామని, రైతు కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని వివరించారు.
అలాగే పొగాకు కొనుగోలు ప్రక్రియలో పూర్తిస్థాయి పారదర్శకత ఉండేలా చర్యలు తీసుకోవాలని, మధ్యవర్తుల జోక్యాన్ని తగ్గించి రైతులకు న్యాయమైన ధర అందే విధంగా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. మార్కెటింగ్ వ్యవస్థను మరింత సమర్థవంతంగా రూపొందించి రైతుల శ్రమకు తగిన ప్రతిఫలం లభించేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.
రైతులు వినిపించిన ప్రతి అంశాన్ని శ్రద్ధగా ఆలకించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ, పొగాకు రైతుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి అన్ని విధాలుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రైతులకు న్యాయమైన ధర లభించేలా, మార్కెటింగ్ వ్యవస్థలో ఉన్న సమస్యలను పరిష్కరించేలా సంబంధిత శాఖ అధికారులతో చర్చించి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.
రైతాంగం బలోపేతమే ప్రభుత్వ లక్ష్యమని, రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారి సమస్యల పరిష్కారానికి తన వంతు బాధ్యతను పూర్తిగా నిర్వర్తిస్తానని ఎమ్మెల్యే భరోసా కల్పించారు. రైతుల అభ్యర్థనలు, సూచనలను ప్రభుత్వ స్థాయిలో ప్రస్తావించి, వారికి న్యాయం జరిగేలా నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు.

# ఇది పిరికిపందలు చేసే చర్య : శివారెడ్డి



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, ఆగష్టు 7:**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం రెంటచింతల మండలంలోని రెంటాల గ్రామంలో మాజీ జడ్పీటీసీ నవులూరి భాస్కర్ రెడ్డి కుమారుడు చెన్నారెడ్డి ని గుర్తు తెలియని దుండగులు దారుణంగా హత్య చేయటం పై అమరావతి పార్టీ మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి స్పందించారు. ఇలా దారుణంగా హత్య చేయటం అనేది పిరికి పందలు చేసే చర్యగా అభివర్ణించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ఇలా చంపుకుంటే పోతే చివరకు గ్రామాలన్నీ ఖాళీ అయ్యి గ్రామాభివృద్ధి కుంటుపడుతుందని, కుటుంబాలు ఛిన్నాభిన్నం అయిపోతాయని అన్నారు. ఇలాంటి ఫ్యాక్షన్ రాజకీయాలు అసలు మంచివి కావు అని శివారెడ్డి తెలిపారు.

## ముత్యాలపల్లిలో ఆక్రమణల తొలగింపుకు ముందస్తు మార్కింగ్



**మొగల్తూరు ఆగస్టు 07 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

మొగల్తూరు మండలం ముత్యాలపల్లిలో జాతీయ రహదారి216 ఆంజనేయస్వామి గుడి వద్ద నుంచి హై స్కూల్ మరియు డ్రైన్ వెంబడి ఉన్న ఆక్రమణలు గతంలో హైకోర్టులో వేసిన పిల్ ఆధారంగా కోర్టు ఆదేశాల మేరకు డ్రైన్ కెనాల్ను ఆనుకుని ఉన్న ప్రభుత్వ స్థలాల్లో ఆక్రమణల తొలగింపునకు అధికారులు ముందస్తు చర్యల్లో భాగంగా మార్కింగ్ ప్రక్రియ మొదలుపెట్టారు. ఈ మేరకు ఆక్రమిత ప్రాంతాలను గుర్తిస్తూ మార్కింగ్ నిర్వహించారు. రెవెన్యూ, జాతీయ రహదారుల శాఖ అధికారులు పోలీసుల భద్రత మధ్య మార్కింగ్ ప్రక్రియ చేపట్టారు. ప్రభుత్వ భూములను గుర్తించినిబంధనల ప్రకారంఆక్రమణలు తొలగించేందుకు ఈ చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. మార్కింగ్ జరుగుతున్న సమయంలో కొందరు స్థానికులు అధికారులను కలిసి తమ అభ్యంతరాలను వ్యక్తం చేయగా, అధికారులునిబంధనల మేరకేచర్యలు తీసుకుంటున్నామని వివరించారు. మార్కింగ్ పూర్తయిన అనంతరం త్వరలోనే ఆక్రమణల తొలగింపు కార్యక్రమం చేపట్టనున్నట్లు సమాచారం.

## యల్లటూరు కు రెవెన్యూ సమస్యల నివేదన





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఆగస్టు 7:**

రెవెన్యూ సమస్యల పరిష్కారానికి గాను సిద్ధవటం మండలం మాధవరం వన్ గ్రామంలోని కనకదుర్గ కళ్యాణ మండపంలో శుక్రవారం సదస్సు జరిగింది. ఒంటిమిట్ట సిద్ధవటం నందలూరు మండలాలకు చెందిన ప్రజల రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో రాజంపేట జనసేన పార్టీ పార్లమెంట్ కన్వీనర్ ఎల్లట్టూరు శ్రీనివాసరాజు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన శ్రీనివాసరాజు ను ఒంటిమిట్ట మండల తెలుగు దేశం నాయకులు కలవడం జరిగింది. రెవిన్యూ శాఖలో నిర్లక్ష్యం నిలువెత్తున కొనసాగుతోందని ప్రజలు పలుమార్లు సమస్యల పరిష్కారం కోసం దేవుణ్ణి కార్యాలయం చుట్టూ తిరుగుతున్న ఫలితం కనిపించడం లేదని వారు శ్రీనివాసరాజుకు తెలిపారు. రెవెన్యూ శాఖ పరంగా ప్రక్షాళన చేపట్టకపోతే కూటమి ప్రభుత్వానికి కూడా జగన్ రెడ్డి ప్రభుత్వం లాగానే ఆ ప్రతిష్ట వచ్చే అవకాశం ఉందని ఆయనకు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య మామిళ్ల ఈశ్వరయ్య సింగల్ విండో మాజీ అధ్యక్షుడు నంది మండలం ప్రభాకర్ రాజు, డాక్టర్ శివకుమార్, కృష్ణారెడ్డి శ్రీనివాసరెడ్డి, బోడగల చంద్రబాబు, సయ్యద్ చాంద్ విజయ భాస్కర్ రెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, నందలూరు మండలం నాయకులు శివరామరాజు సమ్మెట శివప్రసాద్ వినోద్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం.. మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి





**లక్కిరెడ్డిపల్లి..జనసముద్రం న్యూస్ ఆగస్టు 8**

కూటమి ప్రభుత్వంలోని భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం జరుగుతుందని మంత్రి సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి తెలిపారు. శనివారం నాడు లక్కిరెడ్డిపల్లి మండలఓ దిన్నెపాడు గ్రామం లో జరిగినటువంటి గ్రామసభ లో నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో మండల తహసీల్దార్ క్రాంతి కుమార్ మరియు మండలాధ్యక్షుడు యనమల మదమోహన్ తో కలిసి పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వంలో రైతులకు పెద్దపీట వేస్తుందని కూటమి ప్రభుత్వంలో శాశ్విత భూ సమస్యలకు పరిష్కారం జరుగుతుందని గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలకు తావలేకుండా కూటమి ప్రభుత్వంలో అత్యాధునిక సాంకేతికత ఉపయోగించి భూ వివాదాలకు పరిష్కారం చూపుతున్నామని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రణాళిక బద్ధంగా రెవెన్యూ సిబ్బంది పనిచేస్తుందని రీ సర్వే పూర్తయిన ప్రతి గ్రామంలో గ్రామ సభలు నిర్వహిస్తున్నామని కావున ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నూతన పట్టాదారు పాసు పుస్తకాలలో ఏవైనా తప్పిదాలు ఉంటే వాటిని పరిష్కరించుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బందితోపాటు, క్లస్టర్ కన్వీనర్ శంకారపు జయరాం, లక్కిరెడ్డిపల్లి సింగిల్ విండో అధ్యక్షుడు లక్ష్మీ నరసింహా రాజు, చెరువు చైర్మన్ మోహన్ రెడ్డి, ధర్మరాజు,సర్పంచ్ రవిరాజు గ్రామ అధ్యక్షుడు ఓబులేసు, సంజీవ రాజు, సుబ్బరాజు, పీరయ్య టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రపంచ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఆగస్టు 7**

ప్రపంచ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా లక్కిరెడ్డిపల్లెలో ఐసిడిఎస్ ప్రాజెక్టులోని సిడిపిఓ జహ్రాబి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు సిడిపిఓ జహ్రాబి గర్భవతులు బాలింతలు పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం వలన శిశువు వ్యాధినిరోధక శక్తిని కలిగి ఉండి శరీర పెరుగుదలను బాగుంది, మెదడు చురుకుగా పని చేస్తుందని అలాగే జీర్ణక్రియ సమస్యలు ఎటువంటివి రావు అని ఆమె తెలిపారు తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం వలన ఇంటి ఖర్చులు తగ్గుతాయని అలాగే తల్లి ఆరోగ్యం కూడా కుదుటపడుతుందని ఆమె పేర్కొన్నారు

ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు రూపా లక్ష్మి,హుస్సేన్ అమ్మ అరుణమ్మ సుజాత,సోని ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధి సంక్షేమ మా మే మా లక్ష్యం.
## ఎమ్మెల్యే రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి. పాశిం.



**నెల్లూరు, ఆగస్టు 7, జన సముద్రం జిల్లా ప్రతినిధి**

అభివృద్ధి సంక్షేమమాలో కూటమి ప్రభుత్వం రాష్ట్రం లో ముందంజలోఉందని ఎమ్మెల్యే రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి. పాశిం. సునీల్ కుమార్ స్పష్టంచేశారు. ఆయన శుక్రవారం తిరుపతి జిల్లా చిట్టమూరు మండలం ఉప్పలమర్తి గ్రామం లో మండలం టీడీపీ అధ్యక్షులు కిషోర్ నాయుడు తో కలసి రెండు ఏళ్ళ లో కూటమి పాలన అభివృద్ధి – సంక్షేమంఇంటింటి ప్రచార కార్యక్రమానిఉప్పలమర్తి పంచాయతీ నందు డోర్ టూ డోర్ తిరుగుతూ కూటమి నాయకులతో కలసి కరపత్రం అందించి రెండేళ్లలో చేసిన అభివృద్ధి సంక్షేమంనువివరిస్తున్న. డాక్టర్ శ్రీ పాశిం సునీల్ కుమార్ శాసన సభ్యులు మరియుటీడీపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శిమాట్లాడుతూ. గత ప్రభుత్వంలో పంచాయతీ లో ఎటువంటి అభివృద్ధి జరగలేదు.

గతంలో చంద్రబాబు నాయుడు హయాంలో వేసిన సీసీ రోడ్లు తప్ప ఒక్క రోడ్ వైసిపి ప్రభుత్వంలో వేయలేదని ఏద్దేవా చేశారు .కూటమి ప్రభుత్వంలో పంచాయతీ లో393పెన్షన్లుఅందిస్తున్నాం.రైతులకు అన్నదాత సుఖీభవ కింద 160 మందికి 43 లక్షలు అందించామాని తెలిపారు.

చదువు కొనే విద్యార్థుని, విద్యార్థులకు తల్లికి వందనం 116 మంది విద్యార్థులకు 41 లక్షలు అందిస్తున్నామాని అన్నారు.ఆటో డ్రైవర్ల సేవలో 21 మందికి 3 లక్షల 15 వేలు అందించామాని తెలిపారు.మహిళలకు వెలుగు పథకం ద్వారా బ్యాంక్ లింకేజ్, వడ్డీలేని రుణాలు, ఉన్నతి తదితరవి 4 కోట్ల 54 లక్షల రూపాయలుఅందించామాని సూచించారు.

ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ద్వారా 28 లక్షల 43 వేల రూపాయలపనులుచేశామని తెలిపారు .

ఆర్డబ్ల్యూఎస్ శాఖ ద్వారా 1 లక్ష 73 వేల రూపాయలతో పనులు చేశామని అన్నారు .30 లక్షల రూపాయలతో సిసి రోడ్లు వేసాం.CMRF కింద 3 మందికి 2 లక్షల 65వేల రూపాయలు అందించామాని తెలిపారు.

ఈ రెండేళ్లలో పంచాయతీ నందు దాదాపుగా 7 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి చేసాం అని ఎమ్మెల్యే పా శిం అన్నారు.

ఈ కార్యక్రమం లోమారం రెడ్డి. జనార్దన్ రెడ్డి. రాజేష్ రెడ్డి. చిన్న రావు. కస్టర్ యూనిట్ ఇంచార్జి. బి ఎల్ ఓ.టీడీపీ నాయకులు. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## "గంజాయి".. విక్రయదారులు, వినియోగదారులపై నిఘా :- పోలీస్ శాఖ
## రైల్వే కోడూరు టౌన్‌లో 210 మందికి గంజాయి పరీక్షలు..!!

**తిరుపతి జిల్లా ఇన్చార్జి న్యూస్**
**ఆగస్టు 7 జనసముద్రం న్యూస్**

తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని రైల్వేకోడూరు మండలం నందు తిరుపతి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఎల్. సుబ్బరాయుడు, ఎస్పీ ఆదేశాల మేరకు, రేణిగుంట డీఎస్పీ వై. శ్రీనివాసరావు పర్యవేక్షణలో, రైల్వే కోడూరు సీఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో రైల్వే కోడూరు టౌన్‌లో గంజాయి వినియోగంపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.

చిట్వేల్ రోడ్‌లోని హాస్పిటల్ సమీపంలో గంజాయి టెస్ట్ కిట్లను ఉపయోగించి మొత్తం 210 మందికి గంజాయి పరీక్షలు నిర్వహించడం జరిగింది...

అలాగే, గంజాయి వినియోగం మరియు విక్రయాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించేందుకు పోలీసు సమాచారదారుల





వ్యవస్థను మరింత బలోపేతం చేసి, గంజాయి సరఫరా చేసే వ్యక్తులు, విక్రయదారులు మరియు వినియోగదారుల కదలికలపై నిఘా ఉంచుతున్నామని అధికారులు తెలిపారు.

ప్రజలు గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారాన్ని పోలీసులకు తెలియజేసి సహకరించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు చాలా గోప్యం గా ఉంచబడతాయని తెలిపారు..

అదేవిదంగా యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు పోలీసు శాఖ తరఫున నిరంతరం చర్యలు చేపడుతున్నామని తెలిపారు...

గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం, విక్రయం మరియు సరఫరాకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

## నాగార్జున సాగరకు చేరనున్న వరద నీరు
## నాగార్జునసాగర్ 30,518 క్యూసెక్కులు వచ్చి చేరుతుంది

**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,ఆగస్టు 07**

తెలుగు రాష్ట్రాలను రెండు నెలల గా ఎ లేని నో ప్రభావ కారణంగా తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొంది ఈ సమయంలో నే కృష్ణానది ఎగువ పరివాహక ప్రాంతాలలో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి దీంతో ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు వరద ఉధృత గణనీయంగా పెరిగింది దీనికి తోడు ఎగువ రాష్ట్రాలైన మహారాష్ట్ర కర్ణాటక పరివాహక ప్రాంతాలలో విస్తారంగా వర్షాలు పడుతూ ఉండడంతో కృష్ణానది పైనున్న ఆల్మట్టి నారాయణపూర్ జలాశయాలు నిండి పూర్తి స్థాయి సామర్థ్యాన్ని సంతరించుకోవడం తో ఈ జలాశయాలకు వచ్చి చేరుతున్న ప్రతి నీటి చుక్కను ప్రాజెక్టు గేట్లు ఎత్తి దిగువకు విడుదల చేస్తున్నారు దీంతో వరద తెలుగు రాష్ట్రాలకు చేరింది ముందుగా తెలంగాణ రాష్ట్రంలో గద్వాలలోని జూరాల ప్రాజెక్టు కూడా పూర్తి సామర్థ్యాన్ని సంతరించుకొని నిండుకుండలా మారింది. వరదను దిగువనున్న శ్రీశైలం ప్రాజెక్టుకు విడుదల చేస్తున్నారు దీంతో శ్రీశైలం డ్యాం కూడా 869 అడుగులకు చేరింది ప్రస్తుతం జూరాల నుంచి శ్రీశైలానికి రెండు లక్షల 50 వేల క్యూసెక్కులు వరద వచ్చి చేరుతుంది ఇదే విధంగా మరో మూడు రోజులు వరద వచ్చి చేరితే పూర్తిస్థాయి నీటి సామర్థ్యాన్ని సంతరించుకొనుంది దీంతో శ్రీశైలం ప్రాజెక్టు చలవిద్యుత్ కేంద్రాల ద్వారా మరియు గేట్ల ద్వారా కూడా నీటిని విడుదల చేసే అవకాశం పుష్కలంగా ఉంది వరద నీరు సాగర్ జలాశయానికి కూడా చేరనుంది



ఇప్పటివరకు ఏలినినో ప్రభావం మరోవైపు రుతుపవనాలు సహకరించక జలాశయాలు డెడ్ స్టోరేజ్ కి చేరినవి వీటన్నింటిని చేదించుకొని కృష్ణమ్మ బీరవిరా గలగల మంటూ తెలుగు రాష్ట్రాలకు చేరువైంది దీంతో రెండు తెలుగు రాష్ట్రాల రైతులు ప్రజలు తాగునీరు వ్యవసాయ సాగునీరు విద్యుత్ కాంతుల రావడంతో ఆనందోత్సవాలతో సంతోషంగా ఉన్నారు

కృష్ణా పరివాహక ప్రాజెక్టుల నీటి సమాచారం

1..ఆల్మట్టి ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 519.60
పూర్తిస్థాయి సామర్థ్యం 123.08
ప్రస్తుత సామర్థ్యం 117.5

2. నారాయణపూర్
పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 33.331 టీఎంసీలు
ప్రస్తుతం 30 టీఎంసీలు

3. జూరాల
పూర్తి స్థాయి సామర్థ్యం 9 టీఎంసీలు
ప్రస్తుతం సామర్థ్యం 7 టీఎంసీలు

4. శ్రీశైలం
పూర్తిస్థాయి నీడిమట్టం 885
పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 215.80 టిఎంసిలు
ప్రస్తుతం 873 అడుగులు
155.2652 టీఎంసీలు
పవర్ హౌస్ నుండి..30,518
కుడి పవర్ హౌస్ నుండి..4,739 టీఎంసీలు
ఎడమ పవర్ హౌస్ నుంచి 25779 టీఎంసీల నీరు

5. నాగార్జునసాగర్ 590 అడుగులు
312 టీఎంసీల సామర్థ్యం
ప్రస్తుతం 515.30
137.34 టీఎంసీలు

## పోలవరం అసెంబ్లీ నియోజకవర్గం డ్రాఫ్ట్ ఓటర్ లిస్టును విడుదల చేస్తున్న భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బొల్లిన నిర్మల కిషోర్... మరియు భాజాపాశ్రేణులు

**జనసముద్రం న్యూస్ కొయ్యలగూడెం**
**మండల రిపోర్టర్ ఈ.మనోహర్, ఆగస్టు 07,**

స్థానిక సంస్థల ఎన్నికలకు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలి అని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బొల్లిన నిర్మల కిషోర్ పేర్కొన్నారు మండలంలోని కన్నాపురం గ్రామంలో ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో మండల అధ్యక్షులు గోలిశెట్టి వాసు అధ్యక్షతన నిర్వహించిన మండల పార్టీ సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్ ఐ ఆర్ కార్యక్రమం వేగవంతంగా జరుగుతోందని అందుకు సంబంధించి డ్రాఫ్ట్ వాటర్ లిస్టును విడుదల చేయడం జరిగిందని తెలియజేశారు ఆ లిస్టును పరిశీలించి అవసరం మేరకు ఫారం సిక్స్ ఫారం సెవెన్ ఫారం ఎయిట్ లను వాడాలని ఆమె సూచించారు అదే మాదిరిగా రానున్న స్థానిక




సంస్థల ఎన్నికలకు భారతీయ జనతా పార్టీ సిద్ధం కావాలని ఆమె సూచించారు పార్టీ బలోపేతానికి అనేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వీరవరపు నివాస్ మండల పార్టీ అధ్యక్షులు గోలిశెట్టి వాసు ఎస్ ఐఆర్ బి ఎల్ ఏ 1 చిటికిన రమేష్ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మోడీపల్లి నాగు జిల్లా కార్యవర్గ సభ్యులు మరియు ఎస్ ఐ ఆర్ కోకన్వీనర్ ఆరేటి ఏసుబాబు జిల్లా కార్యవర్గ సభ్యులు చిరవూరు శ్రీనివాస్ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కటిక రాధాకృష్ణ ఎస్ఐఆర్ మండల కన్వీనర్ పెనుమర్తి సురేష్ బాబు మండల ప్రధాన కార్యదర్శిలు బాలన్ నరేష్ ఇస్సాకోటి మంజునాథ్ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు మల్లవరపు శ్రీనివాస్ తో పాటుగా మట్టే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ ప్రాజెక్ట్ కాలనీ విద్యుత్ ను ట్రాన్స్ కో కు మార్చేందుకు చర్యలు: ఈఈ రమేష్



**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,ఆగస్టు 07**

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ లో అంతరభాగమైన విజయపురిసౌత్ లో విద్యుత్ బకాయిలు సుమారు 33 కోట్ల వరకు ఉన్నట్లు సాగర్ ప్రాజెక్ట్ ఈఈ రమేష్ తెలిపారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ దశాబ్దాలుగా విజయపురిసౌత్ లో కాలనీ వాసులు విద్యుత్ బుకాయిలు చెల్లించకపోవడంతో విద్యుత్ బకాయిలు 33 కోట్ల వరకు పేరుకుపోయాయన్నారు. దీనితో సాగర్ ప్రాజెక్ట్ కాలనీ కి ట్రాన్స్ కో అధికారులు విద్యుత్ నిలిపివేస్తున్నట్లు తెలిపారు.సమస్యను పరిష్కరించేందుకు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో చర్యలు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఇరిగేషన్ శాఖ నుంచి బకాయిలను కొంతమేర చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.ఇరిగేషన్ శాఖ- ట్రాన్స్ కో డిపార్ట్మెంట్ లు సమన్వయం తో సమస్యను పరిష్కరించుకోనున్నట్ల తెలిపారు.ఆయన వెంట సాగర్ డ్యామ్ డి ఈ శ్రీకాంత్,ఏఈ సుధాకర్ తదితరులు ఉన్నారు

# విద్యార్థులకు భవిత భరోసా.. సొంత డబ్బులతో పుస్తకాలు పంపిణీ చేసిన ఓం ప్రకాష్



**విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న మండల యువ నాయకుడు ఓం ప్రకాష్.**

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు 7 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

విద్యార్థుల విద్యాభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్న మొగతడకల ఓం ప్రకాష్ మరోసారి తన మంచి మనసు చాటుకున్నారు. ద్వారకాతిరుమలలోని ఎంపీపీ పాఠశాల విద్యార్థులకు తన సొంత ఖర్చులతో సుమారు రూ. 10,000 విలువైన పుస్తకాలను కొనుగోలు చేసి అందజేశారు.పాఠశాలలో ప్రత్యేకంగా నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు స్వయంగా పుస్తకాలు పంపిణీ చేసి వారితో ముచ్చటించారు. ఆర్థిక పరిస్థితులు ఏలా ఉన్నా పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులను ప్రోత్సహించారు. సమాజంలో పిల్లలకు చేయూతనివ్వడం అందరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.

ఈ ఉదార కార్యక్రమం చేపట్టిన ఓం ప్రకాష్‌ను పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు, స్థానికులు అభినందించారు.

ఈ కార్యక్రమంలో పాకనాటి శేషు బాబు, శివకుమార్, తేజ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై... ఆగస్టు 6 నుండి 15 వరకు ప్రచార పాదయాత్రలు

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ హరినాథ్ రెడ్డి..




**తిరుపతి జిల్లా ఇన్చార్జి న్యూస్ ఆగస్టు 7 జనసముద్రం న్యూస్**

తిరుపతి జిల్లా రైల్వే కోడూరు మండలం కోడూరు పట్టణంలో బిజెపి విధానాలను నిరసిస్తూ ఆగస్టు 6 నుండి 15 వరకు ప్రచార జాతాలు, పాదయాత్రలు, సెప్టెంబర్ 1న జరుగు చలో ఢిల్లీ జయప్రదం చేయాలని సిపిఐ ఆధ్వర్యంలో రైల్వే కోడూరు టోల్గేట్ వైఎస్ఆర్ సర్కిల్ నుండి. పాత బస్టాండ్ ఎన్టీఆర్ సర్కిల్ వరకు ప్రసాద్ యాత్ర అక్కడ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ హరినాథ్ రెడ్డి గారు ప్రసంగం ఇచ్చి గంటను కూరగాయలు మార్కెట్ సందులో పాత బజార్ వరకు పాదయాత్ర కొనసాగించి అక్కడ ముగించడం జరిగినది

**ఈ సందర్భంగా హరినాథ్ రెడ్డి గారు మాట్లాడుతూ**

ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు, నల్లదానం వెలికితీత, దేశీయత, మేక్ ఇండియా, జన్ధన్ యోజన, ధరల స్థిరీకరణ నిధి , సమగ్రాభివృద్ధి వంటి ఎన్నికల వాగ్దానాలు అధికారంలోకి వచ్చి 12 సం,, అయినా అమలు చేయడంలో ఘోరంగా విఫలమైన బిజెపి సర్కార్ ప్రజలో ప్రజా సమస్యలను పూర్తిగా పక్కకు నెట్టి కులం పేరుతో మతం పేరుతో ప్రాంతం పేరుతో భావం పేరుతో భాష పేరుతో వైశ్యమ్మ రాజకీయాలకు పాల్పడుతూ దేవుడి పేరుతో దేశభక్తి పేరుతో రాజకీయ లబ్ధికి వాడుకుంటూ సిబిఐ ఈడి లాంటి స్వతంత్ర దర్యాప్తు సంస్థలను రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటూ ఇటు ఎన్నికల కమిషన్ ను, ఆటో న్యాయస్థానాలను కూడా ప్రభావితం చేస్తూ బిజెపి ఇతర రాష్ట్రాలపై రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ భారత రాజ్యాంగానికి తూర్పు పొడుస్తూ,ప్రజాస్వామ్యాన్ని నిలువునా ఖూనీ చేస్తూ, నిరంకుశ పాలనకు నిస్సిగ్గుగా ప్రకటిస్తోందని వారు విమర్శించారు...

సిపిఐ జిల్లా పార్టీ కార్యదర్శి పి మురళి గారు మాట్లాడుతూ

వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తామని, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని నమ్మబలికిన నరేంద్ర మోడీ ప్రతి ఏటా విత్తనాలు ఎరువులు పురుగుమందులు పెట్టుబడుల భారాన్ని పెంచుతూ రాయితీలను కుదిస్తూ కనీస మద్దతు ధరపై కనికరం చూపకుండా, గిట్టుబాటు ధరకు చట్టబద్ధత కల్పించకుండా, అతివృష్టి అనావృష్టితో అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతాంగాన్ని ఆదుకునేందుకు రుణ విముక్తుల్ని చేయడానికి ససేమిరా అంటూ సాగు చట్టాల పేరుతో వ్యవసాయాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టి రైతులను కట్టు బానిసలుగా మార్చాలని చూస్తున్నారన్నారు. స్వాతంత్రానికి పూర్వం నుండి శ్రమజీవుల రక్త మాంసాలతో నిర్మితమైన ప్రభుత్వ రంగ సంస్థలను ఒక్కటొక్కటిగా తెగ నమ్ముతూ కార్మిక చట్టాలను సమూలంగా మార్పులు చేసి శ్రమదోపిడీకి ద్వారాలు తెరిచారన్నారు....

ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కేతారి రాధాకృష్ణ మాట్లాడుతూ

విద్యారంగానికి తగినన్ని నిధులు కేటాయించకుండా ఒక పక్కా ప్రణాళికతో కేజీ నుండి పీజీ వరకు ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసి, కార్పొరేటు సంస్థలపై ఆధారపడే స్థితికి నెట్టారన్నారు. యూనివర్సిటీలకు నిధులు నియామకాలు చేపట్టకుండా రాష్ట్రాలకు ఉన్న హక్కులు అవకాశాలను కేంద్ర ప్రభుత్వ పరిధిలోకి తెచ్చి ఆర్ఎస్ఎస్ ఐడియాలజీని ఎక్కించాలన్న చూస్తున్నారన్నారు.

వరుస పేపర్ లీకేజీలతో ప్రభుత్వ మీద నమ్మకం కోల్పోయేవిధంగావ్యవహరిస్తున్నారని, లక్షలాదిమంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న వారిని అరికట్టడంలో విఫలమైన కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలన్న ప్రజల డిమాండ్ ను పెడచెవిన పెట్టిన కేంద్ర ప్రభుత్వం నైతిక విలువలకు సమాధి కడుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు...సిపిఐ పార్టీ రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య. ఏఐటియుసి రైల్వే కోడూరు నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు ఎం గంగాధర్ దాసరి జయచంద్ర. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ఎం జయరామయ్య. ఏపీఎండిసి ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రెటరీ పోకూరు మురళి

అంగన్వాడి రాష్ట్ర నాయకులు ఎన్ సరోజినమ్మ. రైల్వే కోడూరు మండల పార్టీ కార్యదర్శి దార్ల రాజశేఖర్. ఓబులవారిపల్లి మండల పార్టీ కార్యదర్శి చింతలపూ రి నాగమ్మ. పెనగలూరు మండల పార్టీ కార్యదర్శి గానిగిపెంట ఆదినారాయణ

ఆశ వర్కర్స్ యూనియన్ రైల్వే కోడూరు నియోజకవర్గం కార్యదర్శి రత్నమ్మ. డి హెచ్ పి ఎస్ కోడూరు ఏరియా కార్యదర్శి కటారి గోపాల్. పార్టీ రైల్వే కోడూరు నియోజకవర్గ కౌన్సిల్ సభ్యులు శివరామకృష్ణదేవరా.

కోడూరు మండల సహాయ కార్యదర్శి గంగాపూర్ తేజ్ కుమార్. పెనగలూరు మండల సహాయ కార్యదర్శి ఈరి లక్ష్మి నారాయణ. తెనాలి రేవూరి శంకరయ్య. శివశంకర్.చిట్వేలి మండలం సిపిఐ నాయకులు తిప్పన ప్రసాద్. సామా గంగయ్య. ఈ కార్యక్రమానికి 250 మంది కార్యకర్తలు పాల్గొని ఎర్రజెండాలతో కదం తొక్కి పాదయాత్రను జయప్రదం చేయడం జరిగినది




# DSC స్పోర్ట్స్ కోటా నియామకాలపై సీబీఐ విచారణ జరిపి, పూర్తి వివరాలను బహిర్గతం చేయాలి ఆమ్ ఆద్మీ పార్టీ



**జనసముద్రం న్యూస్,విశాఖపట్నం,ఆగస్టు,8,**

ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఋజ స్పోర్ట్స్ కోటా ఉపాధ్యాయ నియామకాలపై వస్తున్న తీవ్ర ఆరోపణలు రాష్ట్ర యువత, క్రీడాకారులు, నిరుద్యోగుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శీర రమేష్ కుమార్ పేర్కొన్నారు.

ఫైనల్ ఎంపిక జాబితా విడుదలైన తర్వాత పలువురు అభ్యర్థులు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. తక్కువ స్థాయి క్రీడా విజయాలు సాధించిన వారికి ఉద్యోగాలు వచ్చాయని, అత్యున్నత ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు ఎంపిక కాలేదని ఆరోపిస్తున్నారు. స్పోర్ట్స్ సర్టిఫికెట్ల ధృవీకరణలో పారదర్శకత లేదని, కోట్ల రూపాయలకు పోస్టులు విక్రయించారని, DSC ప్రశ్నాపత్రం లీక్ జరిగిందనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.

ఈ ఆరోపణల నిజానిజాలు ప్రభుత్వ ప్రకటనలతో కాదు, స్వతంత్ర సీబీఐ విచారణతోనే తేలాలని ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు బెజ్జపురపు గౌరీశంకర్ డిమాండ్ చేశారు.

అదేవిధంగా స్పోర్ట్స్ కోటా ఎంపిక ప్రక్రియను పూర్తిగా పునఃసమీక్షించి, అభ్యర్థుల మార్కులు, ప్రాధాన్యత (Priority), సర్టిఫికెట్ ధృవీకరణ వివరాలు, ఎంపిక ప్రమాణాలు వంటి పూర్తి సమాచారాన్ని ప్రజలకు వెల్లడించాలని ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

నిజమైన అర్హులైన క్రీడాకారులు అన్యాయానికి గురయ్యారనే ఆరోపణలు అత్యంత తీవ్రమైనవని, ప్రభుత్వం పూర్తి పారదర్శకతతో వ్యవహరించి ప్రజల అనుమానాలను నివృత్తి చేయాలని శీర రమేష్ కుమార్ అన్నారు.

ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సీబీఐ విచారణకు సిఫార్సు చేసి, పూర్తి వివరాలను బహిర్గతం చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ప్రజాసంఘాలతో కలిసి ఆమ్ ఆద్మీ పార్టీ ఉద్యమాన్ని చేపడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు పోలాకి చిన్నా గారు పాల్గొన్నారు.

# డ్రగ్ రహిత సమాజం మనందరి బాధ్యత: సిఐ మూర్తి






**తూర్పుగోదావరి/ సీతానగరం/ ఆగస్టు 07/ జనసముద్రం న్యూస్ :**

స్థానిక జివికె కన్వెన్షన్ హాలులో 'డ్రగ్ రహిత సమాజం మనందరి బాధ్యత' అనే అంశంపై నార్త్ జోన్ సిఐ మూర్తి, ఎస్.ఐ. శ్రీనునాయక్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మూర్తి మాట్లాడుతూ మత్తు పదార్థాల తయారీ, రవాణా, అమ్మకాలు మరియు వినియోగం చట్ట ప్రకారం తీవ్రమైన నేరమని స్పష్టం చేశారు. పాఠశాలలు, కళాశాల విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే శారీరక, మానసిక దుష్ప్రభావాలపై అవగాహన కల్పించడంలో ఏఎన్ఎమ్, అంగన్వాడీ సిబ్బంది కీలక పాత్ర పోషించాలన్నారు. పిల్లల ప్రవర్తనలో ఆకస్మిక మార్పులొస్తే తల్లిదండ్రులు గమనించి, వారితోస్నేహపూర్వకంగామాట్లాడాలని సూచించారు. మండలంలో ఎక్కడైనా మత్తుపదార్థాల విక్రయం లేదా వినియోగం జరుగుతున్నట్లు అనుమానం వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అనంతరం ర్యాలీ నిర్వహించి సీతానగరం బస్టాండ్ సెంటర్ వద్ద మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలేజీ విద్యార్థులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లు మరియు మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



## జమ్మలమడక లో జరిగిన దేశంకోసం మధ్యవర్తిత్వం 3.0 కార్యక్రమం

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల రూరల్, ఆగష్టు 7:**

దేశంకోసం మధ్యవర్తిత్వం 3.0 కార్యక్రమం మాచర్ల రూరల్ గ్రామమైన జమ్మలమడక లో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా

మధ్యవర్తిత్వం ద్వారా సమయాన్ని, డబ్బుని ఆదా చేసుకొని ప్రశాంతమైన జీవనం కొనసాగించవచ్చని మాచర్ల మండల న్యాయ సేవా కమిటీ సభ్యులు, పల్నాడు జిల్లా దిశ కమిటీ మెంబర్ మరియు శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందురెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మెట్టు గోవిందరెడ్డి ప్రసంగిస్తూ.. చిన్న ,చిన్న సమస్యలకు గొడవలు పెట్టుకొని కక్షలు, కార్పన్యాలకు లోనై జీవితాన్ని నాశనం చేసుకోకుండా మధ్యవర్తిత్వం ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలని ఆయన అన్నారు. కేంద్ర న్యాయ సేవా కమిటీ వారి యొక్క ఆదేశాల మేరకు ,రాష్ట్ర న్యాయ సేవా కమిటీ వారి ఆదేశాల మేరకు మరియు జిల్లా న్యాయ సేవ కమిటీ వారి ఆదేశాల మేరకు మాచర్ల మండల న్యాయ సేవా కమిటీ వారి ఆధ్వర్యంలో ఆగష్టు 1 తేదీ నుండి 7 తేదీ వరకు గ్రామాలలో దేశం కోసం మధ్యవర్తిత్వం




3.0 కార్యక్రమం పై అవగాహన ఏర్పాటు చేస్తున్నట్లు గోవిందురెడ్డి తెలిపారు. అనంతరం జమ్మలమడక గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థినీ , విద్యార్థులు చేత ర్యాలీ నిర్వహించి జమ్మలమడక గ్రామంలోని ప్రజలకు దేశం కోసం మధ్యవర్తిత్వం 3.0 కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించి కరపత్రాలు పంచిపెట్టారు. అనంతరం మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే గొడవలు పెట్టుకోకుండా నైతిక ఆధ్యాత్మిక విలువలతో మెలగాలని మీరు గొడవలు పెట్టుకుని ఆ గొడవలను మీ తల్లిదండ్రుల దగ్గరకు తీసుకెళ్లి వాటిని పెద్దవి చేసి పోలీస్ స్టేషన్ల చుట్టూ ,కోర్టుల చుట్టూ తిరుగుతూ ఇబ్బంది పడవద్దు అని



గోవిందురెడ్డి తెలియజేశారు. అంతేకాకుండా మీరు ఇక్కడ జరిగినటువంటి దేశం కోసం మధ్యత్వం 3.శీ కార్యక్రమాన్ని మీ తల్లిదండ్రులకు తెలియజేసి పోలీస్ స్టేషనులకు , కోర్టులకు వెళితే వచ్చేటటువంటి ఇబ్బందులు వారికి తెలియజేసి మధ్యవర్తిత్వం ద్వారా సమస్యలనుపరిష్కరించుకోవాలనిమీరుతల్లిదండ్రుల కు తెలియజేయాలని గోవిందరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంటెన్షిప్ చేస్తున్న జూనియర్ లాయర్ రాజేశ్వరి ,పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం ఆర్. బుచ్చిబాబు, సిహెచ్ కెనడీ మాస్టార్, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ,విద్యార్థులు జమ్మలమడక గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలలో సకల సౌకర్యాలతో విద్యాబోధన, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగష్టు 7, 2026:**

ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, ఆదర్శ పాఠశాలలు, ఆశ్రమ గురుకుల పాఠశాలలలో సకల సదుపాయాలు కల్పించి సుశిక్షితులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన బోధన అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఇటీవల విడుదల చేసిన పర్ఫామెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ 2025-26 సంవత్సరపు ర్యాంకులలో మంచిర్యాల జిల్లా 2వ స్థానం సాధించిన సందర్భంగా జిల్లాలోని పాఠశాలలో అవలంబించిన ఉత్తమ ఆచరణలు, పర్ఫామెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ ర్యాంక్ మెరుగవ్వడానికి దోహదపడిన అంశాలు, స్కూల్ సేఫ్టీ & సెక్యూరిటీ డొమైన్ అంశాల అమలు తీరు, ఇతరత్రా పరిశీలించడం కొరకు ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర్, జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు) పి.శ్రీజ, జిల్లా విద్యాధికారి జి.సదానందం ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా విద్యాశాఖ తరపున వచ్చిన ఖమ్మం అర్బన్ మండల విద్యాధికారి కె.వి. శైలజ లక్ష్మి, ఖమ్మం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం సెక్టోరల్ అధికారిని వి.రూబీ, ప్రభుత్వ ఉన్నతపాఠశాల-రాజేంద్రనగర్ప్రధానోపాధ్యాయురాలు కె.గాయత్రి లు శుక్రవారం మంచిర్యాల జిల్లాలోని మందమర్రి మండలం రామకృష్ణాపూర్ లో గల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, హాజీపూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, ఇతర పాఠశాలలను సందర్శించి పాఠశాలలలో అమలవుతున్న ఉత్తమ ఆచరణలను



పరిశీలించి మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాధికారి పి.చంద్రయ్యతో కలిసి జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ను కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలు కల్పించి నిష్ణాతులైన ఉపాధ్యాయులచే విద్యా బోధన అందించడం జరుగుతుందని తెలిపారు.

ఈ క్రమంలో ఉపాధ్యాయులకు అవసరమైన శిక్షణ అందించడం జరిగిందని, జిల్లా, మండల అధికారుల సమన్వయంతో పాఠశాలలను క్రమం తప్పకుండా సందర్శించి పాఠశాలలలో పరిస్థితులను పర్యవేక్షించడం జరిగిందని తెలిపారు.

ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి పాఠశాలలలో అవసరమైన సౌకర్యాలు, విద్యార్థుల పురోభివృద్ధికి చర్యలు తీసుకున్నామని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించడం జరిగిందని తెలిపారు. గత సంవత్సరం విద్యార్థుల చేరికలు ప్రభుత్వ పాఠశాలలలో 4 శాతం ఉండగా ఈ విద్యా సంవత్సరం ఇప్పటివరకు 6.5 శాతంగా ఉందని, 8 శాతానికి పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని, దాదాపు 4 వేలమంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలలలో చేరారని తెలిపారు. ప్రతిరోజు 75 నుండి 80 శాతం విద్యార్థుల హాజరు నమోదు అవుతుందని, 90 శాతానికి పెంచేదిశగా చర్యలు తీసుకుంటున్నామని, విద్యార్థుల గైర్హాజరుపై వారి తల్లిదండ్రులతో సమీక్షించి విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలలకు వచ్చేలా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గం వారిగా ఉపాధ్యాయులతో వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేసి ఉపాధ్యాయులు తమ సెలవుకు సంబంధించిన పత్రాన్ని ఆ గ్రూప్ లో పోస్ట్ చేసేలా చర్యలు తీసుకున్నామని, పాఠశాలల సందర్శన సమయంలో ఉపాధ్యాయులు గ్రూప్ లో సెలవు పత్రం పోస్ట్ చేయకుండా విధులకు గైర్హాజరు అయినట్లయితే చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గిరిజన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి ఆదివాసి పిల్లలు పాఠశాలలకు వచ్చేలా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. పారిశుద్ధ్యం, త్రాగునీరు, నాణ్యమైన ఆహారం క్రమం తప్పకుండా అందించడంతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి తగు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. మంచిర్యాల జిల్లా విద్యారంగంలో ముందంజలో ఉండటంలో ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ వ్యాఖ్యలు రాష్ట్రవ్యాప్తంగా దళిత సంఘాల హర్షం





మంత్రి అడ్లూరి లక్ష్మణ్



**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 7 ఆగస్టు**

భారత కరెన్సీ నోటు పై అంబేద్కర్ ఫోటో ముద్రించాలని తెలంగాణ రాష్ట్ర మంత్రి అడ్డూరి లక్ష్మణ్ ఇటీవల ప్రకటించడం జరిగింది.

ఇట్టి వ్యాఖ్యలపై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దళిత సంఘ నాయకులు, బహుజనులు, సామాజిక కార్యకర్తలు, మేధావి వర్గాలు మంత్రిచేసిన వ్యాఖ్యలను స్వాగతిస్తూ జమ్మికుంట (టౌన్) లోని దళిత సంఘాలు, బహుజన నాయకులు "హర్షం" ప్రకటించారు.

ప్రపంచ మేధావి, భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కు ఎంతో గౌరవం ఇవ్వాలని కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటోను ముద్రించాలని సాధన కమిటీ ని అభినందించారు. సమితి చేసే ధర్నాలకు సంఘీభావం ప్రకటించాలని కోరారు.

అంబేద్కర్ లేకపోతే ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ వర్గాల వారి పరిస్థితిని ఊహించలేమని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గాంధీ కి ఇచ్చిన గౌరవాన్ని అంబేద్కర్ కు కూడా ఇవ్వాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఈ సందర్భంగాగుర్తు చేశారు.

## ఆస్తి కబ్జాపై మాజీ సర్పంచ్‌కు వ్యతిరేకంగా బాధితురాలి శాంతియుత నిరసన

**తూర్పుగోదావరి/ సీతానగరం/ ఆగస్టు 07/ జనసముద్రం న్యూస్ :**




రఘుదేవపురం మాజీ సర్పంచ్ ఇండిగిమెల్లి చంద్రలీల తమ ఆస్తిని అక్రమంగా ఆక్రమించుకున్నారని, తనకు న్యాయం జరిగే వరకు శాంతియుత నిరాహార దీక్ష చేపడతానని బాధితురాలు ఏడిద ప్రియదర్శిని తెలిపారు. ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె తన ఆవేదనను వ్యక్తం చేశారు. తన దివంగత భర్త ఏడిద దొరబాబు, పిల్లల కోసం మామగారు ఇచ్చిన 0.05 సెంట్ల డాబా ఇల్లు, ఏడు కుంచాల పంట పొలాన్ని చంద్రలీల అధికార బలంతో దౌర్జన్యంగా ఆక్రమించారని ప్రియదర్శిని ఆరోపించారు. ఆగస్టు 10వ తేదీ ఉదయం 10 గంటల నుండి రఘుదేవపురంలోని బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహం వద్ద ప్రజాస్వామ్యబద్ధంగా నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు వెల్లడించారు. శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా నిరసన తెలుపుతానని పేర్కొంటూ ఇప్పటికే పోలీసు స్టేషన్‌లో వినతిపత్రం ఇచ్చామని, తనకు న్యాయం జరిగేలా పోలీసులు సహకరించాలని కోరారు. జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు స్పందించాలని.. మహిళా, ప్రజా సంఘాలు, పార్టీలకతీతంగా నాయకులు తనకు మద్దతుగా నిలవాలని ఆమె అభ్యర్థించారు. ఈ నిరసన కార్యక్రమంలో బాధితురాలితో పాటు కోడే మోజేష్ బాబు, ఏడిద యశ్వంత్ బాబు, ఏడిద రాణి సుష్మిత తదితరులు పాల్గొననున్నారు.

## మహిళా మోర్చా మండల అధ్యక్షురాలుగా మల్లవరపు మాధవి నియామకం



**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, ఆగస్టు 07,**

భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా కొయ్యలగూడెం మండల అధ్యక్షురాలిగా కొయ్యలగూడెం పట్టణానికి చెందిన మల్లవరపు మాధవి నియమితులు అయినట్లు కొయ్యలగూడెం మండల పార్టీ అధ్యక్షులు గోలిశెట్టి వాసు తెలిపారు ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బొల్లిన నిర్మల కిషోర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు పోలవరం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ వీరవరపు నివాస్ ఆధ్వర్యంలో మాధవికి నియామక పత్రాన్ని అందించినట్లు వాసు తెలిపారు పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని మాధవి తెలియజేశారు నూతనంగా బాధ్యతలు చేపట్టిన మాధవిని పలువురు పార్టీ నేతలు అభినందించారు ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి శ్రేణులు పాల్గొన్నారు

## వేల్పూర్ లో ఆరోగ్యశ్రీ సాధన దినోత్సవం



**వేల్పూర్ మండలం జనసముద్రం న్యూస్, రాజు ఆగస్టు07**

వేల్పూర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆరోగ్యశ్రీ సాధన దినోత్సవం నిర్వహించారు. మండల అధ్యక్షుడు శివరాజ్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన మధ్యతరగతి కుటుంబ వర్గాలకు ఉచిత వైద్య విద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రజలందరికీ అందుబాటులో ఉండాలని భావనతో ఆరోగ్యశ్రీ పథకం అందుబాటులోకి తీసుకువచ్చిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఉద్యమం చేయడంతో ఆరోగ్యశ్రీ పథకం వచ్చిందన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఇందులో పాల్గొన్నారు. రానున్న రోజులలో ఆరోగ్యశ్రీ పథకం ఇంకా ముందుకు తీసుకెళ్లాలని మరియు దీని ద్వారా పేదవారికి మంచి వైద్యం అందాలని కోరారు.







Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram